

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

స్థలమిచ్చిన దాత తుమ్మలపల్లి శ్రీహరి గారి పేరు, వాగ్గేయకారుడు క్షేత్రయ్య పేరు రెండూ తీసేసారు. కళాక్షేత్రానికి కూడా ఏ దోపిడీదారుడి పేరో పెడతారనుకుంటా! అన్నిటికీ పేర్లు, రంగులు మార్చటం ఆయనకు వున్న మానసిక జబ్బేమో!

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

## నేటి నుంచి 'తూర్పు'న చంద్రబాబు పర్యటన



తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బుధవారం నుంచి మూడురోజుల పాటు ఉమ్మడి గోదావరి జిల్లాలో పర్యటించనున్నారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు రాష్ట్రంలోని వివిధ

2లో

# లోకేష్ మనఇంటి అబ్బాయే!

**19 రోజుల్లో 20వేలమందితో సెల్ఫీలు**
**కరచాలనం చేసేందుకు యువత తహతహ**
**ప్రతిఒక్కరిలో ఆపద్బాంధవుడు వచ్చాడన్న భావన**
**యువగళం పాదయాత్రతో చరిత్ర సృష్టిస్తున్న లోకేష్**

యువగళం పాదయాత్రతో తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సరికొత్త చరిత్ర సృష్టిస్తున్నారు. రాజకీయ యవనికపై ఇప్పటివరకు జరిగిన పాదయాత్రలకు భిన్నంగా యువగళం పాదయాత్ర కొనసాగుతున్నది. ప్రతిరోజూ పాదయాత్ర పారంభానికి ముందు విడిది ప్రాంతంలో 'సెల్ఫీ విత్ లోకేష్' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీనికి అనూహ్య స్పందన లభిస్తోంది. లోకేష్ తో సెల్ఫీ దిగేందుకు పోటీపడుతున్న వారంతా యువకులే కావటం విశేషం. ప్రతిరోజూ దాదాపు వెయ్యిమందివరకు సెల్ఫీలు దిగుతున్నారు. అంతకంటే ఎక్కువవచ్చినప్పటికి



ఏమాత్రం విసుగు ప్రదర్శించకుండా అందరితో సెల్ఫీలు దిగిన తర్వాతనే ఆరోజు పాదయాత్రకు శ్రీకారం చూడుతున్నారు. పాదయాత్ర ప్రారంభించిన 19 రోజులకే 20వేల మందితో లోకేష్ సెల్ఫీలు దిగారు. రోజుకు వెయ్యిమందితో

2లో

# అసలు సినిమా ముందు ముందు చూపిస్తా

\- వైసీపీకి నారా లోకేష్ హెచ్చరిక



- మైకు లాక్కుంటే ప్రజలే నిలదీస్తారు.
- జగన్ 420 కాక మరేమిటి?
- సీమకు పట్టిన శని జగన్ రెడ్డి
- యువగళం బహిరంగసభలో లోకేష్ ధ్వజం

"యువగళం పాదయాత్రతో అసలు యుద్ధం మొదలైంది. ఇది పాదయాత్ర కాదు దండయాత్ర. అసలు సినిమా ముందుముందు చూపిస్తా" అని వైసీపీ ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హెచ్చరించారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం సాయంత్రం కీలపూడి భారీ బహిరంగసభలో లోకేష్ ప్రసంగిస్తూ సిఎం జగన్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'జగన్ ది అధికార మదం. మనది యువగళం. జగన్ ది పోలీస్ బలం. మనది ప్రజాబలం. నేను ఊరూరా స్టూల్ వేసుకుని మాట్లాడితే ఈ జగన్ లాక్కున్నాడు. నా గొంతులో సౌండ్ ఉన్నంత వరకు నిన్ను వదలను జగన్' అని లోకేశ్ హెచ్చరించారు. తన మైకు లాకుంటే తన తరపున 5కోట్లమంది ప్రజలే జగన్ నిలదీస్తారన్నారు. జగన్ రెడ్డి తాడేపల్లి కొంప నుండి బయటకు వస్తే ప్రజలు రాళ్లు, టమోటాలు వేస్తారని పరదాలు కట్టుకుని వస్తున్నాడని విమర్శించారు. తాను దమ్ము, ధైర్యంతో ప్రజల మధ్య నడుస్తున్నానన్నారు. భయం తన బయోడేటాలో లేదని, సౌండ్ వెహికల్, మైక్, స్టూల్ లాక్కున్నా ఏ మాత్రం వెనుకంజవేయనని స్పష్టం చేశారు. తాడేపల్లి కొంపకు కిలోమీటరు దూరంలో రాజు అనే వ్యక్తి గంజాయి మత్తులో రాణి అనే దళిత యువతిని కత్తులతో పొడిచి చంపితే, జగన్ రెడ్డి రూ.10 లక్షలు పరిహారం ఇచ్చి చేతులు దులుపుకోవాలని చూశాడన్నారు. అంటే ఆమె జీవితం విలువ పది లక్షలా? నేను రూ.20 లక్షలు ఇస్తా రాణి ప్రాణాన్ని తీసుకొస్తావా జగన్? అని లోకేష్ ప్రశ్నించారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి సరఫరా జరుగుతోందని

15లో



ఎస్, నేను గర్వంగా చెబుతున్నాను ఆయనే మా భవిష్యత్తు!

# చంద్రబాబు ఒక్కరే 'విజనరీ'

**ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ చిరంజీవిరావు**



ఏదైనా రాష్ట్రం లేదా ప్రాంతం అభివృద్ధి చెందాలి అంటే పాలకునికి ఒక స్పష్టమైన విజన్ వుండాలి. అప్పుడే అభివృద్ధి సాధ్యమై ప్రజల జీవనప్రమాణాలు పెరుగుతాయి. వర్తమాన రాజకీయాలలో ఒక్క చంద్రబాబునాయుడు కు మాత్రమే ఆ విజన్ వున్నది అని ఉత్తరాంధ్ర నుంచి పట్టభద్రుల నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ వేపాడ చిరంజీవిరావు తెలిపారు. డాక్టర్ చిరంజీవిరావు మంగళవారం చైతన్యరథం పత్రికకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూ లో వివిధ అంశాలపై మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వం ఒక విజన్ తో కాకుండా ఓటుబ్యాంకు రాజకీయాలకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నందువల్ల రాష్ట్రం అన్నిరంగాలలో సర్వనాశనం అయిదన్నారు. అర్థికశాస్త్ర అధ్యాపకునిగా తాను గతంలో

3లో

చైతన్యరథం

# యువగళం-జనవాణి

# 19వ రోజు




## 14-02-2023

**కీలపూడి, పిచ్చాటూరు మండలం, సత్యవేడు నియోజకవర్గం (తిరుపతి జిల్లా).**

**జనమంతా జగనన్నే మా దరిద్రం అంటున్నారు సైకోరెడ్డీ!**

ఈరోజు ఉదయం సత్యవేడు నియోజకవర్గం విత్తలతడుకు నుంచి పాదయాత్ర ప్రారంభించాను. అరణ్య కండ్రికలో దాసరి సామాజికవర్గానికి చెందిన మహిళలు కలిసి వారి సాదకబాధలు నాతో పంచుకున్నారు. గాజులు, పాత్రలు అమ్ముతూ చాలీచాలని సంపాదనతో బతుకుబండి లాగడం కష్టంగా ఉందని ఆవేదన చెందారు. గత టీడీపీ ప్రభుత్వంలో 100 యూనిట్లవరకు ఉచితంగా విద్యుత్, రూ.30వేల సబ్సిడీ లోన్లు ఇచ్చేవారని...ఇప్పుడు అవన్నీ ఆపేశారని చెప్పారు. అమరావతి అనే అక్క తమ గోడు వెళ్లబోసుకుంటూ... తమ జీవనోపాధికి అవసరమైన వెదురు బొంగులను అడవికి వెళ్లి తెచ్చుకుంటుంటే కేసులుపెట్టి వేధిస్తున్నారని. తాము ఎలా బతకాలని వాపోయింది. జగన్ రెడ్డీ...నీకు దమ్ముంటే శేషాచలం అడవులను అడ్డంగా దోచేస్తున్న చిత్తూరు వీరప్పన్ పెద్దిరెడ్డి గ్యాంగ్ ను అడ్డుకో... రెక్కాడితేగానీ డొక్కాడని ఈ పేదలపై ప్రతాపం ఎందుకు?

పాదయాత్ర దారిలో తుంబూరు దళితవాడలో ఎస్సీ సోదరులు నన్ను కలిశారు. ఎన్నికల సమయంలో 200 యూనిట్లవరకు ఉచితంగా కరెంటు ఇస్తానని చెప్పిన జగన్ ఇప్పుడు రకరకాల సాకులతో ఉచిత విద్యుత్ ఆపేసి భారీగా బిల్లులు పంపుతున్నాడని ఆవేదన చెందారు. దళిత కాలనీకి చెందిన మునివేలు అనే అన్న మాట్లాడుతూ... గతంలో నాకు కరెంట్ బిల్లు 200 యూనిట్లకు లోపు వచ్చేది. అందువల్ల నేను కరెంట్ బిల్లు చెల్లించలేదు. ఉచితమే కదా అని అనుకున్నాను. 3.8 సంవత్సరాల నుంచి ఫైన్లు వేసి ఇప్పుడు రూ.40,850లు కట్టమన్నారు. లేదంటే కనెక్షన్ తీసేస్తామని చెప్పడంతో బతిమాలుకొని నెలకు వెయ్యి చొప్పున కడుతున్నానని చెప్పాడు. అమలు చేయడం చేతకానప్పుడు ఉచిత హామీలు ఇవ్వకూడదు కదా బాబూ అని వాపోయాడు. దళితసోదరులను మోసగించి ఓట్లు వేయించుకొని అధికార పీఠమెక్కిన జగన్మోసపురెడ్డీ... ఏదో ఊడబొడిచానని జగనన్నే మా భవిష్యత్తు అంటూ నీ సైకోసైన్యాన్ని ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయమని చెబుతున్నావు కదా... ముందుగా మునివేలు అన్నకు సమాధానం చెప్పవయ్యా?! నింద్రలో నేతమ్స్ షుగర్ ఫ్యాక్టరీ బాధిత రైతులు నన్ను కలిశారు. వారు తమ ఆవేదన విన్నిస్తూ... యాజమాన్యం 4 వేల మంది చెరుకు రైతుల్ని మోసం చేసింది. చెరుకు తోలిన తరువాత రూ.37 కోట్ల రూపాయిలు బకాయి పెట్టి కంపెనీ మూసేశారు. వైసిపి నేతలు కంపెనీ తెరిపిస్తామని, బకాయిలు అన్ని విడుదల చేస్తామని హామీ ఇచ్చి మోసం చేశారు. నేతమ్స్ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో ఒక డిప్యూటీ సీఎం, ఇద్దరు మంత్రులు, ఆరుగురు ఎమ్మెల్యేలు, ఉన్నా పట్టించుకునే నాథుడే లేడు. మంత్రి రోజాని పలుమార్లు కలవగా... ఆవిడ కంపెనీ వద్దకు వచ్చి మీటింగ్ పెట్టారు. 2021 డిసెంబర్ కి ఫ్యాక్టరీ తిరిగి ప్రారంభించి, బకాయిలు అన్ని విడుదల చేయిస్తానని చెప్పారు...ఇప్పటి వరకూ బకాయిలు విడుదల చెయ్యలేదు. కలెక్టరేట్ ఎదుట 10 సార్లు ధర్నా చేసినా చెవిటివాని ముందు శంఖం ఊదినట్టే అయింది. సిఎం రేణిగుంటకి వచ్చినప్పుడు మమ్మల్ని ఆయనతో కలిపిస్తానని రోజా తమవెంట తీసుకెళ్లారు. కానీ సిఎం మమ్మల్ని కలవలేదు. సిఎం ఎందుకు తమను కలవలేదని అడిగితే నాకే అపాయింట్మెంట్ లేదు ఇక మిమ్మల్ని ఏం కలుస్తారంటూ ఆమె వెళ్లిపోయిందని చెరకు రైతులు బాధపడ్డారు. ప్రజాప్రతినిధి అంటే తమ నియోకవర్గ ప్రజలకు ఏ కష్టమొచ్చినా నేనున్నానని భరోసా కల్పించాలి గానీ... పారిపోయి తాడేపల్లి కొంపచుట్టూ తిరగడం కాదు రోజారెడ్డీ?!

Yours
Nara Lokesh

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

20వరోజు - 15-2-2023
(బుధవారం)
సత్యవేడు నియోజకవర్గం,
తిరుపతిజిల్లా

ఉదయం

8.00: కీలపూడి (పిచ్చాటూరు మండలం)లోని విడిది కేంద్రంలో ఎస్సీ సామాజికవర్గీయులతో సమావేశం. అనంతరం పాదయాత్ర ప్రారంభం.

9.05: కీలపూడిలో చెరకు రైతులతో సమావేశం.

11.00: పిచ్చాటూరులో అరణ్య ప్రాజెక్టు వద్ద స్థానికులతో సమావేశం.

12.50: వెంకటరెడ్డి కండ్రిగలో భోజన విరామం.

1.40: వెంకటరెడ్డి కండ్రిగలో మహిళలతో ముఖాముఖి సమావేశం.

సాయంత్రం

3.40: మద్దికండ్రిగ (కెవిబిపురం మండలం)లో స్థానికులతో మాటామంతీ.

4.30: ఆరాయిలో స్థానికులతో మాటామంతీ.

6.35: సదాశివపురంలో స్థానికులతో మాటామంతీ.

7.10: రాయపేడు విడిది కేంద్రంలో బస.

## లోకేష్ మనఇంటి అబ్బాయే!

(మొదటిపేజీ తరువాయి)

సెల్ఫీలు దిగటమంటే ఆషామాషీ విషయం కాదు. సహజంగా సినీరంగంలో వుండే హీరోలు లేదా హీరోయిన్‌లు లేదా ఇతర ప్రముఖ నటులతో సెల్ఫీలు దిగేందుకు అభిమానులు ఆరాటపడుతుంటారు. దేశ రాజకీయ యవనికపై దూసుకువస్తున్న ఒక యువనాయకుడితో సెల్ఫీలు దిగేందుకు యువతీ, యువకులు బారులు తీరుతుండటం ఒక చరిత్రే. లోకేష్ తో కరచాలనమ చేసేందుకు యువత తహతహలాడుతోంది. ఈ తరహా సంఘటన ఇంతకుముందెప్పుడూ చోటుచేసుకోలేదు. లోకేష్ తో సెల్ఫీలు దిగుతున్నవారిలో ఎక్కువమంది కొత్తగా ఓటుహక్కు పొందినవారే కావటం గమనార్హం. వారంతా లోకేష్ తో సెల్ఫీలు దిగేందుకు చూపుతున్న ఉత్సాహం, తెలుగుదేశంపార్టీకి ప్రజలలో రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణకు సంకేతంగా భావించవచ్చు. అంతేగాక వారంతా లోకేష్ ను తమ భావి ఆశాజ్యోతిగా భావిస్తున్నారన్న విషయం స్పష్టమవుతున్నది. ఆ విధమైన భరోసా కలగజేయటంలో లోకేష్ సఫలీకృతులయ్యారు. వర్తమాన రాజకీయాలలో ఈ పరిణామం వినూత్న ఒరవడికి శ్రీకారం చుట్టింది.

లోకేష్ తన పాదయాత్ర దారిపొడవునా వివిధ వర్గాలను కలుస్తూ వారిని ఆప్యాయంగా పలకరిస్తున్న తీరు ఎంతో ఆకట్టుకుంటోంది. ప్రధానంగా వృద్ధులు, పెద్దలు లోకేష్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకుంటూ దీవెనలు అందిస్తున్నారు. 'లోకేష్ మనలో ఒకడు' అన్న భావన సర్వత్రా వ్యాప్తి చెందింది. లోకేష్ నడక, నడత, పిలుపు, వ్యవహారశైలి అన్నీ ఒక ఆపద్బాంధవుడు తమవద్దకు వచ్చాడు అన్న భావన కలగజేస్తోంది. తన ఉపన్యాసాలలోనూ లోకేష్ అందర్నీ ఆకట్టుకుంటున్నారు. స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూనే అక్కడి స్థానిక నాయకులు, ఎమ్మెల్యేలు, మంత్రులు చివరికి ముఖ్యమంత్రి వరకూ అందర్నీ తన వాగ్బాణాలతో చీల్చి చెండాడుతున్నారు. లోకేష్ ప్రసంగాలు విద్యావంతులలో ఆలోచనను, యువతలో ఉత్తేజాన్ని కలగజేస్తున్నాయి.

## నేటి నుంచి 'తూర్పు'న చంద్రబాబు పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

ప్రాంతాలలో పర్యటిస్తున్నారు. ఆ క్రమంలోనే జగ్గంపేట, పెద్దాపురం, అనపర్తి నియోజకవర్గాలలో మూడురోజుల పాటు జరుపనున్న చంద్రబాబు పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ కార్యక్రమం సందర్భంగా చంద్రబాబు పాల్గొనే రోడ్ షోలు, బహిరంగ సభలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ప్రతి చోటా ఇసుకేస్తే రాలనంతగా జనం హాజరవుతున్నారు. మహిళలు, యువత అత్యధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జరుపుతున్న యువగళం పాదయాత్రకు ప్రజానీకం పోటెత్తుతోంది. ఒక వైపు లోకేష్ పాదయాత్ర జరుగుతుండగానే మరోవైపు చంద్రబాబు పర్యటనలతో రాష్ట్రవ్యాప్తంగా టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం వెల్లువెత్తుతోంది.

## వివేకా హత్య కేసులో దోషుల్ని శిక్షించాలి



లక్కవరపుకోట మండలం, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులు సమావేశంలో శృంగవరపుకోట నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కోళ్ల లలిత కుమారి, తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి శ్రీ కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ ఆధ్వర్యంలో జగనాసుర రక్త చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించిన టీడీపీ నేతలు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ వైఎస్ వివేకానందరెడ్డి కేసులో దోషుల్ని శిక్షించాలని అన్నారు. గొడ్డలిపోటుని గుండెపోటుగా చిత్రీకరించిన ఎంపీ విజయసాయిరెడ్డిని విచారించాలి. ఎన్నికల్లో వైసీపీ సానుభూతి పొందేందుకు హత్య జరిగినట్లు తెలుస్తుంది. ఐ ప్యాక్ టీం ప్రశాంత్ కిషోర్ ని సీబీఐ విచారించాలి. జగన్ రెడ్డి తల్లి విజయమ్మ ప్రచారంలో పదే పదే హత్యల కోసం మాట్లాడారు. సాక్షి పేపర్ లో నారాసుర రక్త చరిత్ర అని బేనర్ పెట్టిన చీఫ్ ఎడిటర్‌ని విచారించాలి. వైసీపీ నేతలు, సాక్షి పేపర్ ప్రజల్ని మోసం చేశారు. 45 కోట్లు సఫారీ ఇచ్చినట్లు వస్తున్న వార్తలపై దర్యాప్తు చెయ్యాలి. జగన్ సింపతి కోసం కోడి కత్తి డ్రామా ఆడారు. రాజకీయ లబ్ది కోసమే వివేకానంద రెడ్డి హత్య జరిగింది. హత్య జరిగిన ఒంటి గంట నుంచి తెల్లవారుజాము వరకూ కాల్స్ పై దృష్టి పెట్టాలి. ప్రజలు వాస్తవాన్ని గ్రహించి జగన్ ని నిలదీయాలి. ప్రజాలకున్న అనుమానాలపై సీఎం జగన్ సమాధానం చెప్పాలి. ఆంధ్రప్రదేశ్ పోలీసులపై నమ్మకం లేదని వివేకా కుమార్తె సునీత కోర్టుకు వెళ్లడం జగన్ సిగ్గుపడాలి.

# ఉత్తరాంధ్ర

చైతన్యరథం
https://www.telugudesam.org/

జగన్ వల్ల న్యాయం జరగదని. కేసును తెలంగాణ లేదా కర్ణాటక రాష్ట్రాలకు బదలాయించాలని సుప్రీంకోర్టులో వివేకా కుమార్తె మొరపెట్టుకోవడం హత్య వెనక సూత్రధారులు ఎవరో తేటతెల్లమవుతుంది.

– పివిజి కుమార్, మాడుగుల నియోజకవర్గం ఇంచార్జి



## 'జగనాసుర రక్త చరిత్ర బహిరంగం' పుస్తకాన్ని రిలీజ్ చేసిన నిమ్మక జయకృష్ణ



మన రాష్ట్రంలో జగనాసుర రాక్షపాలన కొనసాగుతుందని ఇది ప్రజలు గుర్తించాలని టిడిపి నియోజకవర్గ ఇందార్జ్ నిమ్మక జయక్రిష్ణ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం కార్యాలయంలో మంగళవారం టిడిపి రూపొందించిన జగనాసుర పుస్తకాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత చిన్నాన్నను చంపుకున్నారని విమర్శించారు. గుండెపోటుతో చనిపోయారని ముందుగా జగన్నాటకం ఆడి, ఆ తర్వాత హత్య జరిగిందని తేలింది అన్నారు. ఎవరు పాత్ర ఉందో ప్రజలందరికీ తెలుసు.జగన్మోహన్ రెడ్డి కుటుంబం అధికారంలో ఉన్న లేకపోయినా సిబిఐ చుట్టూ తిరుగుతున్నారని ఇటువంటి వారు మన పాలకులు కావడం రాష్ట్రానికి పట్టిన కర్మగా అభివర్ణించారు. సొంత చెల్లిని పక్క రాష్ట్రానికి తరిమేసారని తల్లిని కూడా సాగనంపారన్నారు. సొంత కుటుంబ సభ్యులకు దిక్కు లేకపోతే ప్రజలను ఎలా పాలిస్తారన్నారు. సొంత ఎజెండాతో పరిపాలిస్తున్నారు తప్ప, రాష్ట్రాన్ని గురించి కాదన్నారు. జగన్ నిజస్వరూపాన్ని గుర్తించిన ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారని ఇదే జగన్ విశ్వరూపం అన్నారు. ప్రజలు సైతం గుర్తించి మన రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు గారికి పట్టం కట్టాలన్నారు లేని పక్షంలో మరో శ్రీలంక మరో పాకిస్తాన్‌గా రాష్ట్రం మారుతుంది అన్నారు.ఈ కార్యక్రమం లో పాలకొండ నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ నిమ్మక.జయక్రిష్ణ , రాష్ట్ర కార్యదర్శి కర్నేన.అప్పలనాయుడు, పాలకొండ నగరపంచాయతీ, మండలం అధ్యక్షులు గంటా. సంతోష్,గండి.రామినాయుడు, మాజీ ఏరియా హాస్పిటల్ చైర్మన్ వెన్నపు. శ్రీనివాసరావు, సుంకరి.అనిల్ దత్,కిమిడి. కాశింనాయుడు,అంపోలు.శ్రీనివాసరావు,సర ్పంచ్‌జాడ.శ్రీధర్.శాశపు.సుగుణాకర్.కోట.స ంగంనాయుడు,మండల సెల్‌అధ్యక్షులు, జీలకర్ర.మోహన్.సురవన్న.సుందర్రావు.మం కు.భాస్కరరావు, వారాడ.జగదీష్, మండల యువత,వైస్‌సర్పంచ్‌మజ్జి.పురుషోత్తంనాయ ుడు,రాగోలు.దావీదు,వేణువు.అనిల్,విస్సు.పొ ట్నూరు.శంకర్,పుట్టా.శ్రీను, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి. మీ జిల్లా. నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



వివేకానంద రెడ్డి హత్యకు సంబంధించి అంశాలను ప్రెస్ మీట్ ద్వారా వివరించి "జగనాసుర రక్తచరిత్ర" పుస్తకాన్ని , గోడ పత్రిక విడుదల చేసిన రాజాం నియోజకవర్గ ఇంచార్జ్ కొండ్రు మురళీమోహన్ , నియోజకవర్గ నాయకులు.



పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో పత్రికా సమావేశం నిర్వహించి. వివేకానంద రెడ్డి హత్యకు సంబంధించి "జగనాసుర రక్తచరిత్ర" పుస్తకాన్ని ,గోడ పత్రిక విడుదల చేసిన విజయనగరం నియోజకవర్గ నాయకులు.

## చంద్రబాబు ఒక్కరే 'విజనరీ'

(మొదటిపేజి తరువాయి)

ఆంధ్రప్రదేశ్ గురించి గొప్పగా విద్యార్థులకు బోధించేవాడినని. ఇప్పుడు చెప్పాలంటే సిగ్గుపడాల్సి వస్తుందన్నారు. రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు అసంతృప్తి, అసహనంతో వున్నారు. ప్రభుత్వ విధానాలలో లోపభూయిష్టత కారణంగా రాష్ట్ర అభివృద్ధి తిరోగమన దశలో వున్నదన్నారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు మూడు రాజధానులు ఏర్పాటు చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వ వాదనలో చిత్తశుద్ధిలేదన్నారు. అభివృద్ధికి, రాజధాని వికేంద్రీకరణకు సంబంధమే లేదన్నారు. గుజరాత్ వంటి రాష్ట్రంలో గాంధీనగర్ రాజధాని అయినప్పటికీ సూరత్ తో పాటు మరో 8 నగరాలు బ్రహ్మాండంగా అభివృద్ధి చెందాయని చెప్పారు. పాలకునికి చిత్తశుద్ధి వుంటే అభివృద్ధి ఎక్కడైనా సాధ్యమవుతుందన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో పరిశ్రమలు, ఐటి రంగం ఏర్పాటు, పర్యాటక రంగానికి ప్రోత్సాహం వంటి చర్యల ద్వారా చంద్రబాబు హయాంలోనే అభివృద్ధికి బాటలు వేశారని ఆయన వివరించారు. రాజధాని వికేంద్రీకరణ వల్ల పాలనాపరంగా ఎన్నో ఇబ్బందులు వస్తాయని, ప్రజల సౌకర్యార్థం రాజధాని అనేది ఒకే ప్రాంతంలో వుండాలనేది తన అభిప్రాయమన్నారు.

రాష్ట్రప్రభుత్వం ఉత్పాదకత కు ప్రాధాన్యత నీయకుండా అనుత్పాదక కార్యకలాపాలపై దృష్టి పెట్టడంవల్ల ప్రజలలో సోమరితనం పెరిగి వారి జీవన ప్రమాణాలు కుంటుపడుతున్నాయని డాక్టర్ చిరంజీవిరావు ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు విద్యా ఉద్యోగావకాశాలు కల్పించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఒక శాసనమండలి సభ్యునికి ప్రభుత్వ నిర్ణయాలను మార్చే శక్తి వుండకపోవచ్చు, కానీ విద్యావంతులు, అనుభవజ్ఞులకు వేదికగా వుండే మండలిలో ప్రజావ్యతిరేక నిర్ణయాల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే అవకాశం వుంటుందని చెప్పారు. ఎప్పుడైతే ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నిస్తారో. ప్రజలలో వ్యతిరేకత పెరుగుతుందన్న భయంతో ప్రభుత్వాలు తమ నిర్ణయాలు సరిదిద్దుకునే అవకాశం వుంటుందని చిరంజీవరావు అభిప్రాయపడ్డారు.

**అనుభవం లేదు కానీ ...**

"నాకు రాజకీయ అనుభవం లేదు. కానీ అవగాహన వున్నది. చట్టసభలకు పోటీ చేయాలన్న ఆలోచన కూడా వుండేది కాదు. కానీ ఒకసారి ఆ ప్రతిపాదన వచ్చినప్పుడు, నేను నా సహచర అధ్యాపకులు, విద్యార్థుల ముందు వుంచాను. వారంతా ముక్తకంఠంతో మీలాంటి వారు చట్టసభలలోకి వెళితే ఎంతోకొంత మార్పు తీసుకురావచ్చు అని పట్టుబట్టడంతో నేను పోటీ చేస్తున్నాను." అని డాక్టర్ చిరంజీవిరావు వివరించారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులు. ఉపాధ్యాయులు సైతం వారి సమస్యలపై చట్టసభలో పోరాడగలనని భావించి తనకు మద్ధతుగా నిలుస్తున్నారని చెప్పారు. గ్రామ. వార్డు సచివాలయ ఉద్యోగులలోనూ దాదాపు 40 శాతం మందిలో అసంతృప్తి వున్నట్టు తన దృష్టికి వచ్చిందన్నారు. తనవద్ద ఇప్పటివరకు 50 వేలమంది విద్యార్థులు చదువుకున్నారని, వారిలో పదివేలమంది వివిధ రంగాలలో బాగా స్థిరపడ్డారని. తన గెలుపుకోసం కృషి చేస్తామని వారంతా స్వచ్ఛందంగా ముందుకురావటం తనకెంతో సంతోషంగా వుందని చెప్పారు. వారంతా ఒకరకంగా తన సొంత సైన్యం అని ఆయన పేర్కొన్నారు. వారితో పాటు ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, సామాజికవర్గాల మద్ధతు, అన్నింటికీ మించి బలమైన తెలుగుదేశం పార్టీ యంత్రాంగం తన గెలుపుకు దోహదపడగలవని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రానున్న శాసనమండలి ఎన్నికలలో గెలుపొందటం ద్వారా ప్రభుత్వ వ్యతిరేకతను ప్రతిబింబింప చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## సొంత పత్రికలో తప్పుడు రాతలు : పివిజి కుమార్



జగనాసుర రక్త చరిత్ర బహిరంగం పుస్తకంతో తన క్రూరత్వం బయటపడుతుందన్న అక్కసుతో జగన్ రెడ్డి తన సొంత పత్రికలో తప్పుడు రాతలు రాయిస్తున్నారని ఈ విలేకరుల సమావేశంలో మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పివిజి కుమార్ అన్నారు. మాడుగుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగనాసుర రక్త చరిత్ర బహిరంగం పుస్తకం విడుదల చేశారు.



అరకు నియోజకవర్గం బాకురు పంచాయతి కేంద్రంలో జరిగిన జగనాసుర రక్తచరిత్ర పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీ ఇన్‌ఛార్జి కిడారి శ్రావణ్ కుమార్

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్యకు ప్రధాన కారణం కడప ఎంపీ టిక్కెట్ అని సీబీఐ చార్జిషీట్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. వివేకా హత్యను టిడిపి ప్రభుత్వంపై నెపం చూపి ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చారు.

- బడేటి చంటి, ఏలూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జి

# వివేకానంద హత్య కేసు ఛేదించడంలో జగన్ ప్రభుత్వం విఫలం : వీరాంజనేయులు,చంటి



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన సొంత బాబాయి వివేకానంద రెడ్డి హత్య కేసును ఛేదించడంలో విఫలమయ్యారని ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి బడేటి చంటి ఆరోపించారు. స్థానిక పవర్ పేట లోని పార్టీ కార్యాలయంలో గన్ని, బడేటి మీడియా తో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెల్లెలు డా సునీతారెడ్డి తన తండ్రి, మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్ర పోలీసు అధికారులు ఛేదిస్తారనే నమ్మకం తమకు లేదని అందుకే తన తండ్రి హత్య కేసును పక్కరాష్ట్రానికి బదిలీ చేయాలనీ కోరి, సుప్రీం కోర్టు ద్వారా కేసును పక్క రాష్ట్రానికి బదిలీ చేసుకున్నారని ఇద్దరు గుర్తు చేశారు. దీన్ని బట్టి చుస్తే జగన్ ప్రభుత్వంపై ఆయన కుటుంబ సభ్యులకు ఉన్న నమ్మకం ఏమిటో అర్థం అవుతుందన్నారు. గుండెకు స్టెంట్ వేయించుకొని చికిత్స పొందుతున్న 70 ఏళ్ళు దాటిన వివేకానందరెడ్డిని కిరాతకంగా హత్య చేశారని, ఆయన ఇంట్లోకి ప్రవేశించి న నరహంతకులు ఆయన ముఖంపై పిడి గుద్దులు గుద్దడంతో పాటు ఛాతి మీద 7 సార్లు కొట్టారని ఆ తరువాత గొడ్డలి వేటు వేశారని, రక్తపు మడుగులో కొట్టుమిట్టాడు తున్న వివేకాతో బలవంతంగా తన డ్రైవర్ ప్రసాద్ చంపబోయాడు, అతన్ని వదిలిపెట్ట వద్దు అంటూ ఉత్తరం రాయించి సంతకం పెట్టించారని సాక్షులు చెబుతున్నారని అన్నారు. అనంతరం బెడ్ రూమ్ నుండి బాత్ రూమ్ వరకు వివేకానంద రెడ్డిని లాక్కెళ్లి కిరాతకంగా హతమార్చారని చెబు తున్నా దోషులను ఎందుకు పట్టుకోలేక పోతు న్నారు అని ఆయన ప్రశ్నించారు. జగనా సుర రక్త చరిత్రకు చరమగీతం పాడి ప్రజాస్వా మ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# చంద్రబాబు పర్యటన విజయవంతం కావాలి : వలవల బాబ్జీ



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన పర్యటన విజయవంతం చేయాలని తాడేపల్లిగూడెం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి, కొత్తపేట నియోజకవర్గం పరిశీలకుడు వలవల బాబ్జి కోరారు. కొత్తపేట నియోజక వర్గం పార్టీ నేతల సమావేశం రావులపాలెంలో పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో జరిగింది. 15న 3గంటలకు రాజమండ్రి విమానాశ్రయంలో చంద్రబాబు నాయుడుకి స్వాగతం పలకాలని, 17న అనపర్తిలో మధ్యాహ్నం జరిగే సభకు కార్యకర్తలు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో నాలుగు మండలాలకు చెందిన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వివేకా హత్య కేసులో నిందితులను అరెస్టు చేయాలి : గొల్లపల్లి



కడప మాజీ పార్లమెంటు సభ్యులు వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో అసలు నిందితులను వెంటనే అరెస్ట్ చెయ్యాలని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మాజీమంత్రి గొల్లపల్లి ఆధ్వర్యంలో మల్కిపురంలో జగనాసుర రక్త చరిత్ర ప్లకార్డులను ప్రదర్శించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ వివికానంద రెడ్డిని అతి కిరాతకంగా గొడ్డలితో నరికి చంపేసి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై నెట్టివేసే ప్రయత్నం చేసారని అన్నారు. హత్య జరిగిన మరుసటి రోజు సాక్షి పత్రికలో నారాసుర రక్త చరిత్ర పేరుతో వ్రాసి చంద్రబాబు నాయుడు గారిని ముద్దాయిని చేసే ప్రయత్నం చేసారని, అదే రోజు ఉదయాన్నే వైస్సార్సీపీ నాయకులు హత్య కేసును తప్పు త్రోవ పట్టిస్తూ గుండె పోటుగా చిత్రీకరించే ప్రయత్నం చేసిన నాయకులను, సాక్షి యాజమాన్యాన్ని విచారించి ఈ హత్య వెనుక ఉన్న నిజమైన దోషులను అరెస్ట్ చేసి శిక్షించాలని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో జంపన సత్యనారాయణ రాజు, పిండి సత్యనారాయణ, ఓగూరి సూరిబాబు, బొక్కా గోవింద్, చిక్కా నాగేశ్వరరావు, మహమ్మద్ భాషా, అడ బాల సాయిబాబు, అడబాల యుగంధర్, ముప్పర్తి నాని, రాపాక నవరత్నం, చాగంటి స్వామి, గొణిపాటి రాజా, రుద్రరాజు బంగార్రాజు, తాడి రాము, పిల్లి భాస్కర్, చిటి కిన వెంకన్న, వాడపల్లి సాయి, కొల్లాబత్తుల గోపాల కృష్ణ, అడబాల నాని, అడబాల వెంకట సూరి, ముత్యాల ప్రసాద్, గెద్దాడ సత్యనారాయణ, వాతాడి కొండబాబు, గుబ్బల ప్రసాద్, పితాని వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు పట్టణం తెలుగుదేశం కార్యాలయంలో జగన్నాసుర రక్త చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించిన నియోజకవర్గం టిడిపి నాయకులు కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ దిసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ సుబ్బయ్య చౌదరి కంఠ మని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు రంపచోడవరం నియోజకవర్గంలో మొబైలైజేషన్ ఇంచార్జ్‌గా వెళ్లి అక్కడ ఇంచార్జి వంతల రాజేశ్వరి తో మాట్లాడి నారా చంద్రబాబు నాయుడు యాత్రను విజయవంతం చేయాలనీ సూచించిన అయితాబత్తుల ఆనందరావు

# చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి



పిఠాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ నాయకులతో 15,16,17 తేదీలలో చంద్రబాబు నాయుడు పర్యటనలో భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరినా నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ, అమలాపురం పార్లమెంట్ టీడీపీ ఇంచార్జ్ గంటి హరీష్ మాధుర్, పెద్దాపురం, పిఠా పురం నియోజక వర్గల పరిశీలకులు, రాష్ట్ర కార్యదర్శి, ఎం.పి.పి వెలుగు బంటి వెంకట సత్య ప్రసాద్, ప్రత్తిపాటి రామారావు చౌదరి, ముమ్మిడి దేవి నాగేశ్వరరావు తదితరులు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

భవనాల, సంస్థల, పేర్లు మార్చడం జగన్‌కు ఓ ఫ్యాషన్‌లా తయారైంది. దీనివల్ల ఒరిగేది ఏమిటో అర్థం కావడం లేదు. శాడిజానికి పరాకాష్టగా దీనిని చెప్పుకోవాలి.

- కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి





## చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి

ఈ రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమం 15వ తేది ప్రారంభమవుతున్న సందర్భంగా, వైసీపీ పాలనలో జరిగే దుర్మార్గాలను ఎండగట్టేందుకు చంద్రబాబునాయుడు పర్యటన విజయవంతం చేయాలని ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా ,మండల ,గ్రామాల కమిటీల నాయకులతో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణమూర్తి గారు, ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జి వరుపుల రాజగారు తదితర నాయకులు పాల్గొన్నారు.



## అన్నం పెట్టే పార్టీ టిడిపి

వైసిపి పేదల పొట్ట గొట్టే పార్టీ అని టిడిపి పేదలకు అన్నం పెట్టే పార్టీ అని టిడిపి నాయకులు అన్నారు. మంగళగిరి పట్టణంలో నారా లోకేష్ సహకారంతో కొనసాగుతున్న అన్న క్యాంటీన్ కు నేటితో 250 రోజులు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్ వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళగిరి పట్టణ పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు, మండల పార్టీ అధ్యక్షులు తోట పార్థసారథి లు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం నినాదాలతో ముందుకెళ్లిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. అన్నగారి ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ హయాంలో చంద్రబాబు అన్న క్యాంటీన్లను నెలకొల్పారని అన్నారు.



## ఎస్తేరు రాణి హత్యకు ఎమ్మెల్యే ఆళ్ల బాధ్యత వహించాలి : పోతినేని

సమాజం సిగ్గుపడే విధంగా సీఎం నివాసం కూతవేటు దూరంలో ఆంధురాలైన దళిత మైనార్ బాలిక ఎస్టేరు రాణి ని ఇంట్లోకి వెళ్లి గంజాయి మత్తులో రాజు అనే వ్యక్తి నిర్దాక్షణ్యంగా నరికి చంపితే ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడం దారుణమని గుంటూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు అన్నారు. బాధిత ఎస్తేరు రాణి కుటుంబానికి 25 లక్షల ఎక్స్గ్రేషియా, 10 ఎకరాల పొలం,వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి వద్ద ఎస్తేరు రాణి కుటుంబాన్ని టీడీపీ నాయకులు పరామర్శించారు.

లినిన్న నమ్మం జగన్ రెడ్డి....లి

## నసీర్ అహ్మద్ జన్మదిన వేడుకలు

గుంటూరు జిల్లా కార్యాలయం నందు గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి మహమ్మద్ నసీర్ అహ్మద్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంధాలయం మాజీ ఛైర్మెన్ రాజా మాస్టర్, కార్పొరేటర్లు, క్లస్టర్ ఇంచార్జీలు,అన్నీ డివిజన్ల కమిటీ కార్యవర్గంతో పాటు , కార్పొరేటరుగా పోటీ చేసిన అభ్యర్థులు, రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ అన్నీ అనుబంధ కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



తెనాలి మండలం గుడివాడ గ్రామంలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను తెలుసుకుంటున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్.

## ఘనంగా భీమినేని వందనాదేవి పుట్టినరోజు వేడుక



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి భీమినేని వందనాదేవి గారి పుట్టినరోజు పురస్కరించుకొని తెలుగుదేశం ఆఫీస్ లో నాయకులు కేక్ కట్ చేయించారు. ముందుగా మాజీ శాసన సభ్యులు వై వీ ఆంజనేయులు శాలువా తో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. రాష్ట్ర పార్టీ కార్యదర్శి చౌట శ్రీనివాసరావు జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ల సాంబయ్య జిల్లా కార్యదర్శి బత్తుల చంద్రశేఖర్ పట్టణ పార్టీ అధ్యక్షులు కటకం రామ క్రిష్ణ తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతి నిధి వక్కంటి అజయ్ సత్తెనపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వరరావు29 వార్డ్ కౌనిశిలర్ షేక్ జానీభాష గన్నమనేని శ్రీనివాసరావు గంగూరి వెంకట్రావు లు శాలువా ల తో సత్కరించి పుట్టినరోజు శు భాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



ఈ రోజు తుళ్ళూరు మండలం అనంతవరం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే తాడికొండ నియోజక వర్గం టీడీపీ ఇంఛార్జి శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ గారు మరియు ఇతర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## జగనాసుర రక్త చరిత్ర పోస్టర్ ఆవిష్కరణ

ప్రత్తిపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ మాకినేని పెద్ద రత్తయ్య ఆధ్వర్యంలో జగనాసుర రక్త చరిత్ర పోస్టర్ రిలీజ్ కార్యక్రమం నిర్వహించారు పోస్టర్ని ఉద్దేశించి పెద్ద రత్తయ్య గారు మాట్లాడుతూ 2019 ఎలక్షన్ కి ముందు వైయస్ వివేకానంద రెడ్డి గారిని దారుణంగా హత్య చేసి మొదట గుండెపోటు అని ప్రచారం చేసి దాని తరువాత హత్య చేశారు అని చెప్పి దానికి నారాసుల రక్త చరిత్ర అని తప్పుడు ప్రచారాన్ని చేశారు కానీ నిజం ఇప్పుడు ప్రజలందరికీ కట్టినట్టుగా కనిపిస్తుంది అధికారం కోసం సొంత బాబాయిని హత్య చేసిన కొడుకులు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి నక్కల ఆగస్టు బాబు, ఐ టి డి పి రాష్ట్ర కార్యదర్శి పంచుమర్తి శేషు. తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణ కరువు

వైఎస్సార్సీపీ నాయకులు తూర్పు నియోజకవర్గం ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి నియోజకవర్గాన్ని అల్లకల్లోలం చేయాలని చూస్తున్నారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. వైఎస్సార్సీపీ నాయకులు వేధింపుల వల్ల కృష్ణలంక రాణిగారి తోటలో గుండెపోటుతో మరణించిన చోటి అనే మహిళ మృతదేహాన్ని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మంగళవారం సందర్శించి నివాళులు అర్పించారు. బాధితురాలి కుటుంబ సభ్యులకు గద్దె రామమోహన్ రూ.10 వేలు, కేశినేని శివనాథ్ అందించిన మరో రూ.10 ఆర్థిక సహాయాలను గద్దె రామమోహన్ బాధితులకు అందజేశారు.



ఒక్క ఛాన్స్ ఇవ్వండి, ఆంధ్ర రాష్ట్రాన్ని మార్చి చూపిస్తానని కల్లబొల్లి మాటలు చెప్పిన జగన్ ప్రజలను మోసం చేశాడని టిడిపి యువనేత డాక్టర్ కోడెల శివరాం ఎద్దేవా చేశారు. పెంచిన చార్జీలపై రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిరసన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ముప్పాళ్ల మండలం దమ్మాలపాడు గ్రామంలో అట్టహాసంగా జరిగింది.

దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/



గచ్చు కాలువ వాసులకు అన్యాయం చేస్తే ఊరుకోను. నిరుపేదలపై కక్ష సాధింపు చర్యలకు దిగొద్దు. వేరే చోట స్థలం చూపించి, ఇల్లు కట్టుకునేందుకు ప్రభుత్వం సాయం చేయాలి.

- కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి,టిడిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్

# ప్రకాశం విగ్రహాన్ని తగలబెట్టిన వారిని కఠినంగా శిక్షించాలి : భువనేశ్వరి ప్రసాద్



నెల్లూరు ఏ సి మార్కెట్ వద్ద నున్న ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు విగ్రహాన్ని తగులపెట్టడంతో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ మాజీ కార్పొరేటర్లు, క్లస్టర్ ఇంచార్జ్ లు, పార్టీ నాయకులతో కలిసి ప్రకాశం విగ్రహం వద్ద నిరసన తెలియచేసారు. ఈ సందర్భం గా ఉచ్చి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఆంధ్రకేసరికి అత్యున్నత గౌరవాన్నిచ్చి ఆయన జయంతిని అధికారికంగా రాష్ట్ర పండుగగా ప్రకటిస్తే ఈ వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆయన విగ్రహం తగలబడింది అని అన్నారు. తగులబడిన విగ్రహాన్ని ఏ మేరకు తగులపడిందో తెలియకుండా ఎన్నికల కోడ్ పేరుతో ముసుగు వేశారని ఈ సంఘటనతో మహనీయుల పట్ల వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం బట్టబయలైందని దుయ్యబట్టారు. అంబేద్కర్, పొట్టి శ్రీరాములు, ప్రకాశం పంతులు లాంటి త్యాగమూర్తులు ఓటర్లను ఏ విధంగా ప్రభావితం చేస్తారని ముసుకులు కప్పారని అడుగుతున్నాం. తగులబడిన విగ్రహం స్థానంలో వెంటనే కాంస్య విగ్రహం ఏర్పటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కప్పిర శ్రీనివాసులు, పెంచలనాయుడు, పార్టీ నాయకులు కప్పిర రెవతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



కనిగిరి పట్టణంలో 19వ వార్డులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు కార్యకర్తలు.

# ప్రత్యామ్నాయం చూపకుండా ఇళ్ళు తొలగిస్తే ఊరుకోం : కోటంరెడ్డి



ప్రత్యామ్యాయం చూపకుండా గచ్చు కాలువ ప్రాంతం లోని ఇల్లు తొలగిస్తే చూస్తూ ఊరుకోననీ, బాధితులతో కలిసి ఆందోళన చేస్తామని టిడిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి హెచ్చరించారు. నోటీసులు ఇవ్వకుండా, వేరే చోట స్థలం చూపకుండా ఎలా తొలగిస్తారని ఆయన ప్రశ్నించారు. ఇల్లు ఖాళీ చేయాలని సచివాలయ ఉద్యోగులు కాలనీ వాసులకు చెప్పడంతో దీంతో వారు కోటంరెడ్డిని ఆశ్రయించారు విషయం తెలుసుకున్న కూటం ఒకటి హుటాహుటిన సంఘటన స్థలం చేరుకున్నారు. సిటీ ఇంచార్జ్ కోటంరెడ్డి అధికారులతో మాట్లాడారు. రోడ్డు విస్తరణ సాకుతో ఇల్లు తొలగిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.. వేరే చోట స్థలం చూపించి, ఇల్లు కట్టుకునేందుకు వారికి ప్రభుత్వం నుంచి సాయం ఇప్పించిన తర్వత మాత్రమే ఇల్లు తొలగించాలని అన్నారు.. బాధితులకు తామంతా అండగా ఉంటామని తెలిపారు. ఎన్నికల్లో గెలిపించుకునేందుకు నువ్వు ఇచ్చిన హామీ మరిచిపోయావా అని కోటంరెడ్డి అనిల్ ను ఉద్దేశించి ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు తంభి సుజన్ కుమార్, పుట్ట అజయ్ రెడ్డి ,ఎద్దు మహేష్, సురేంద్ర, సుశీలమ్మ, లత, రాజ్యలక్ష్మి, చిరంజీవి, లోకేష్, అనిల్, కుమార్, సుధాకర్ పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



వెలిగొండ్లలో జగన్ నరకాసుర చరిత్ర, ఇదేం కర్మ మన రాష్టానికి అనే రెండు అంశాలపై నియోజకవర్గ ఇన్చార్జి వర్యులు డా. ఉగ్ర ఆదేశాల మేరకు మండల పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడమైనది. కార్యక్రమంలో భాగంగా 21 పంచాయితీలలోని 56 గ్రామాల్లో 52 రోజులుగా 5430 కుటుంబాలకు సంబంధించిన ప్రజలను ప్రత్యక్షంగా కలిసి టిడిపి అభ్యర్థి డా. ఉగ్రకి ఓట్లు వేసి గెలిపించాలని కోరడం జరిగింది.



గూడూరు నియోజకవర్గం, పట్టణ అద్యక్షులు పులిమి శ్రీనివాసరావు అద్యక్షతన పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి వర్యులు వివేకానంద రెడ్డి హత్యకు సంబంధించిన జగనాసుర రక్త చరిత్ర బుక్‌ను ప్రెస్ మీట్ నిర్వహించి విడుదల చేసిన నాయకులు.

# ఉచిత కంటి వైద్య శిబిరం : కందుల నారాయణరెడ్డి



పెదకాకాని, గుంటూరు వారి సౌజన్యంతో మార్కాపురం మాజీ శాసనసభ్యులు నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా కంటి వైద్య శిబిరంలో 600 మంది పేషెంట్లుకు కంటి పరీక్షలు నిర్వహించగా 150 మందిని డాక్టర్లు కంటి ఆపరేషన్‌కు సిఫార్సు చేశారు. అదే రోజు 50 మంది పేషంట్లను శంకర కంటి ఆసుపత్రికి పంపి ఆపరేషన్ చేయించారు. 96 మంది పేషంట్లను 2 బస్సులలో కంటి ఆపరేషన్ల కొరకు మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి జెండా ఊపి శంకర ఆసుపత్రి పెదకాకానికి పంపించారు. ఈ సందర్భంగా పేషెంట్లకు భోజనం వసతి కల్పించి గుంటూరుకు పంపించారు. ఈ సందర్భంగా నారాయణ రెడ్డికి పేషెంట్లు, వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. మాజీ శాసనసభ్యులు వారు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మార్కాపురం నియోజకవర్గంలో వేల మందికి ఉచిత హెల్త్ క్యాంపులు నిర్వహించి వైద్యుల సిఫార్సు మేరకు మందులు పంపిణీ చేసామని వందలాదిమందికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించామని ఇప్పుడు కూడా శంకర కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజల శ్రేయస్సు తమకు ముఖ్యమని ప్రజలకు విన్నవించారు. భవిష్యత్తులో ఇలాగే మరిన్ని హెల్త్ క్యాంపులు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

జగన్ పాలనలో అంతా అరాచకమే చోటు చేసుకుంది. ఈ సైకో తెలివితేటలు పేర్లు మార్చడానికి తప్ప రాష్ట్ర అభివృద్ధికి ఏ మాత్రం తోడ్పడవు.

– జిసి జనార్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే





## ఉచిత వైద్యసేవలు

హిందూపురం ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆరోగ్య రథం ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ ఆరోగ్య రథం ద్వారా స్థానిక మోతుకపల్లి నందు మంగళవారం నాడు వైద్య సేవలు ప్రజలకు అందించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దాదాపు 300 మంది ఉచిత వైద్య సేవలు పొందారు.తెలుగు తేజం నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ, యెన్.ఆర్.ఐ అభిమానుల సహకారంతో స్వంత నిధులను వెచ్చించి ఆరోగ్య రథం ఏర్పాటు చేయడం జరిగింది.



## పాదయాత్రను విజయవంతం చేయాలి

నారా లోకేష్ శ్రీకాళహస్తికి విచ్చేయు సందర్భంగా యువ గళం పాదయాత్రను విజయవంతం చేయవలసిందిగా శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జ్ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ స్టేట్ సెక్రటరీ దారా పాండు, తొట్టంబేడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంగల్ రాయల్, రాజీవ్ నగర్ చెందిన శ్రీలత తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. నారా లోకేష్ యువ గళం పాదయాత్ర సందర్భంగా పార్టీలో చేరడం శుభసూచికంగా భావిస్తున్నామని అని అన్నారు.



## భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలి

పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ శాసనమండలి ఎన్నికల్లో మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలని కోరడమైనది. బ్యాలెట్ పేపర్లో తన పేరు ఎదురుగా ఒకటి అంకె మాత్రమే వేయాలి. పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి రాంగోపాల్ రెడ్డి ని గెలిపించాలని ప్రకాష్ రెడ్డి కోరడమైనది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి సాలక్క గారి శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ టౌన్ కన్వీనర్ ఒలిపి శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి సురేష్, వెంకటేష్, ఎన్ఎస్ శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, సుబ్బు రామ్మోహన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పెద్దన్న శ్రీవిద్య కృష్ణ నారేపల్లి రామచంద్ర కిరణ్ కుమార్ కిషోర్ నాగేంద్ర తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## జగన్‌కు నైతికత ఉంటే సిబిఐకు సహకరించాలి

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ఏమాత్రం నైతికత ఉన్న వెంటనే రాజీనామా చేసి ఆయన ఆయన భార్య భారతి సిబిఐ విచారణకు హాజరు కావాలని అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఉమామహేశ్వర నాయుడు డిమాండ్ చేశారు. కళ్యాణదుర్గం ఎన్టీఆర్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో జగనాసర రక్త చరిత్ర గోడపత్రికలను ఇతర నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ జగన్ బాబాయిని హత్య చేసిన విషయంలో లేనిపోని నిందలు చంద్రబాబు నాయుడు కుటుంబం పై వేసి సానుభూతి పొంది ముఖ్య మంత్రి పీఠాన్ని దక్కించు కున్నారన్నారు. ఏమాత్రం నైతిక విలువలు ఉన్నా ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేసి సిబిఐ విచారణకు సహకరించాలని ఉమామహేశ్వర నాయుడు డిమాండ్ చేశారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# ఎస్సీ కార్పొరేషన్, సబ్ ప్లాన్ నిధుల దుర్వినియోగం



దళితుల అభివృద్ధి, సంక్షేమం కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 27 సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం రద్దు చేయడం జరిగింది వాటిని మరలా పునరుద్ధరించాలని కదిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎస్సీవిభాగం నాయకులు డిమాండ్ చేశారు. మాల, మాదిగ, రెల్లి కార్పోరేషన్లకు నిధులు కేటాయిం చాలని అన్నారు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి జగన్ రెడ్డి విదేశీ విద్య అన్యాయంగా దూరం చేయడాన్ని నిరసిస్తూ కదిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో,తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్ రాజు ఆదేశానుసారం కదిరి రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ కి వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆర్.డి.వో. కార్యాలయాల ముందు నిరసన తెలియజేసి కార్యాలయ సూపర్డెంట్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ విభాగ రాష్ట్ర అధికార ప్రతినిధి రాజశేఖర్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి బడుగు బలహీన వర్గాల వారి జీవితాలు చిన్నాభిన్నం అయ్యాయని యస్ సి..యస్ టి సబ్ ప్లాన్ నిధులను మళ్లించడం ద్వారా దళిత సామాజిక వర్గాన్ని ఆర్ధికంగాను,సామాజిక పరంగా అణగతొక్కుతుందన్నారు.

# బాబాయి హత్య కేసును ఛేదించడంలో జగన్ విఫలం

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్వంత బాబాయి హత్య కేసును ఛేదించడంలో విఫలమయ్యారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్వయానా చెల్లెలు అయినా సునీతా రెడ్డి తన తండ్రి మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పోలీసు అధికారులు ఛేదిస్తారనే నమ్మకం తమకు లేదని అందుకే తన తండ్రి హత్య కేసును పక్కరాష్ట్రానికి బదిలీ చేయాలనీ కోరి సుప్రీం కోర్టు ద్వారా కేసును పక్క రాష్ట్రానికి బదిలీ చేసుకున్నారని గుర్తు చేశారు. దీన్ని బట్టి చుస్తే జగన్



ప్రభుత్వం పై స్వంత చెల్లికి ఉన్న నమ్మకం తేట తెల్లమైనదని పేర్కొన్నారు. కోడికత్తి దాడి లాగే ఎన్నికల్లో గెలవడానికి మా మామ హత్యకు జగన్ పథక రచన చేసి ఉంటారని అన్నారు.

## జగనాసుర రక్తచరిత్ర బహిర్గతం

పత్తికొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. దానిలో భాగంగా తెలుగు దేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ వివేకానంద రెడ్డి హత్య కుట్రలో జగన్, భారతి రెడ్డి, అవినాష్ రెడ్డి హస్తం వుందని తెలపడం జరిగింది. గుండెపోటుతో మరణించాడని విజయ్ సాయి రెడ్డి చెప్పడం జరిగింది. అలాగే గతంలో సాక్షి మీడియాలో కూడా నారాసుర చరిత్ర అని రావడం జరిగింది. కానీ జగన్ ప్రెస్‌మీట్ పెట్టి గొడ్డలితో నరికి చంపినారు అని తెలపడం ఎలా చంపారో కూడా వివరించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్న కూడా జగన్ మోహన్ రెడ్డి బాబాయి హత్య కేసు ఎంతవరకు వచ్చిందో అని కూడా తెలియని పరిస్థితి కచ్చితంగా వివేకానంద రెడ్డి హత్యలో ఎవరైతే ఉన్నారో వారిని అతి తొందరగా శిక్షించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బత్తిన వెంకట రాముడు గారు ,సాంబశివ రెడ్డి, రామానాయుడు, అశోక్, తిమ్మయ్య చౌదరి, చందోలు తిరుపాల్, పత్తి ప్రసాద్,సంజప్ప, బిటి .గోవిందు, సోమ్లా నాయక్, శ్రీనివాసులు, కడవల సుధాకర్,కొమ్ము వెంకటేష్, హెరాసూరు శ్రీనివాసులు , నరసింహులు యాదవ్, జానకమ్మ, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం



ప్రజారాజధాని అమరావతి కోసం భూమి ఇచ్చిన విజయశ్రీ గారి మృతి పట్ల సంతాపం తెలియజేస్తున్నాను. మీ పాత్ర ఎనలేనిది. మీ త్యాగం, మీ పోరాటం వృథా పోదు తల్లీ! అమరావతి గెలుస్తుంది, చరిత్రలో నిలుస్తుంది. - నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

https://www.telugudesam.org/



## గెలుపే ధ్యేయంగా పని చేయాలి

పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రారామగోపాల్ రెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేయాలని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ కార్యకర్తలకు పిలుపునిచ్చారు .ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో దాదాపు 80వేల ఓట్లు నమోదు అయ్యాయని. దీనికి సంబంధించి నియోజకవర్గంలోని నాయకులు ప్రతి ఓటరును కలిసి . భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గారికి మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీ మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు. అభ్యర్థి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జగన్ రెడ్డి అన్ని వర్గాలవారిని మోసం చేశాడన్నారు.



## జీవన నైపుణ్యాలతోనే వృత్తిలో ప్రగతి సాధ్యం !

- సైకాలజిస్ట్ డా ఎన్ బి సుధాకర్ రెడ్డి

జీవన నైపుణ్యాలను స్వంతం చేసుకున్న వారు వృత్తి, ఉద్యోగాలలో ప్రగతి సాధిస్తారని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి చెప్పారు. మంగళవారం కల్యాణి డ్యామ్ వద్ద ఉన్న పోలీసు శిక్షణా కేంద్రంలో ఆయన పలు అంశాలపై అవగాహన కల్పించారు. చాలా మంది ఉద్యోగం. కుటుంబ సంబంధాల మధ్య సమన్వయం కోల్పోయి ఒత్తిళ్లకు గురవుతుంటారని తెలిపారు. ఆధునిక జీవనశైలి వల్ల కొత్తగా పెళ్లయిన జంటలు పలు సంఘర్షణలతో సతమతం అవుతున్నారని చెప్పారు. అహంకారం. శృంగార లోపం. ఆధిపత్యం, ఆర్థిక సమస్యలు లాంటి అంశాలు దంపతుల మధ్య దూరం పెంచుతున్నాయని చెప్పారు. ప్రతి వ్యక్తి కుటుంబానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కుటుంబ సభ్యులకు తగిన సమయం కేటాయించడం, సరదాగా మాట్లాడటం చేయాలన్నారు.

## మహిళలకు రక్షణ ఏది..? : వర్ల రామయ్య

తాడేపల్లి దివ్యాంగురాలి హత్యపై జాతీయ మానవహక్కుల కమీషన్ కు టిడిపి నేత వర్ల రామయ్య లేఖ రాసారు. తాడేపల్లి క్రైం హబ్ మారిపోయింది.తాడేపల్లిలో ముఖ్యమంత్రి నివాసం, పోలీసు హెడ్ క్వాటర్స్, డీజీపీ ఆఫీసులు ఉన్నప్పటికీ మహిళలకు రక్షణ కరువయ్యింది. తాడేపల్లిలో విచ్చలవిడి డ్రగ్స్ దందాలతో ప్రజల భద్రతకు ముప్పు వాటిల్లుతున్న పోలీసులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. పోలీసుల ఉదాసీన వైఖరితో తాడేపల్లిలో గతంలో కూడా అనే దారుణమైన సంఘటనలు జరిగాయి. భాధితురాలి తల్లి నిందితుడి తల్లిదండ్రులకు కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. భాధితురాలి కుటుంబ సభ్యులకు నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని లేఖలో తెలిపారు.

# విద్యుత్ రంగం అతలాకుతలం : పట్టాభి

రాష్ట్ర విద్యుత్ రంగాన్ని తమ అవినీతి కోసం బలితీసుకున్నసైకో సీఎం జగన్, పుంగనూరు పుడింగి పెద్దిరెడ్డి మూడున్నరేళ్లలో ఏపీ విద్యుత్ డిస్కంలపై రూ.50వేలకోట్ల అప్పుల భారం మోపి, విద్యుత్ ఛార్జీలు, శ్లాబులమార్పు పేరుతో ప్రజలపై విపరీతమైన భారాలుమోపి, పీక్కుతింటున్నారని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ స్పష్టం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నిన్న విద్యుత్ శాఖపై సమీక్షచేసి.



తాను నిర్వహిస్తున్న విద్యుత్ శాఖ అద్భుతమైన ఫలితాలు సాధిస్తోందని, జగన్ పాల నలో విద్యుత్ వినియోగదారులు, పారిశ్రామికవేత్తలు సంతోషంగా ఉన్నారని చెప్పుకొచ్చాడు. రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థలో మంచిమార్పులువచ్చాయని కూడా పెద్దిరెడ్డి డబ్బా లు కొట్టుకున్నాడు.ఒక్కమాటలో చెప్పాలంటే మూడున్నరేళ్లపాలనలో జగన్ రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను సర్వనాశనం చేశాడనే చెప్పాలి. విద్యుత్ రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన టీడీపీ అధినేత, డిస్కంల పనితీరు మెరుగుపరిచి, ట్రాన్స్ మిషన్లలో (సరఫరావ్యవస్థలో) జరిగే నష్టాలను నివారించారు. ప్రతిరోజూ ఎలక్ట్రిసిటీ విభాగానికి అత్యధికప్రాధాన్యత ఇచ్చి, విద్యుత్ రంగంపై శ్రద్ధపెట్టారు. విద్యుత్ సరఫరా సరిగాలేకపోతే, ఆ ప్రభావం రాష్ట్ర అభివృద్ధిపై పడుతుందని భావించే చంద్రబాబు ప్రజలపై పైసాభారం వేయకుండా విద్యుత్ రంగాన్ని బలోపేతం చేశారు.

# జగన్ సైకో పాలనలో మహిళలకు రక్షణ కరువు : అనిత



జగన్ సైకోపాలన, అసమర్థతతో మహిళల మానప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. గంజాయి, మాదకద్రవ్యాలు మహిళలు, చిన్నారుల్ని బలితీసుకుంటున్నా, ముఖ్యమంత్రి తన ఖజానా నింపుకోవడానికి వాటిని పెంచిపోషిస్తున్నాడు. మహిళారక్షణపై తెలుగుమహిళలకు భయపడి డీజీపీ ఆఫీసుచుట్టూ పోలీసుల్ని పెట్టుకున్నాడని తెలుగుమహిళ రాష్ట్రఅధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆమె ఉదయం, సాయంత్రం విలేఖరులతో మాట్లాడారు. మహిళలు, చిన్నారులు కామాంధుల కర్కశత్వానికి బలవుతుంటే, మహిళామంత్రులు, మహిళాకమిషన్ ఛైర్ పర్సన్ మానప్రాణాలకు ఖరీదుకట్టి చేతులు దులుపుకుంటున్నారు. ముఖ్యమంత్రి, హెూంమంత్రి వారి పదవులకు రాజీనామాచేస్తే రాష్ట్రానికి పట్టిన దరిద్రం వదిలిపోద్ది. మద్యం, గంజాయి, మాదకద్రవ్యాల వాడకంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపిన జగన్ రెడ్డి, తాడేపల్లి ఖజానాలోని ట్రంకుపెట్టెలు నింపుకునే పనిలో బిజీగా ఉండి, మహిళల మానప్రాణా లు గాల్లో కలుస్తున్నా పట్టించుకోవడంలేదని, ఆడబిడ్డల జీవితాలకు ఖరీదుకడుతూ, కామాంధుల్ని కనికరిస్తున్నాడని తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు శ్రీమతి వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్ సైకోపాలన, అసమర్థతతో మహిళల మానప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. డీజీపీ ఆఫీసు సమీపంలో గంజాయి మత్తులో ఉన్న కిరాతకుడు దళిత అంధబాలికను దారుణంగా చంపేయడం మొత్తం రాష్ట్రాన్నే కలిచి వేసింది. ఇలాంటి దారుణాలపై టీడీపీ మహిళావిభాగం ఏపీలోని మహిళలు నెత్తీ నోరు కొట్టుకుంటున్నా, ముఖ్యమంత్రిలో చలనం రావడంలేదు. ఇలాంటి చేతగాని వ్యక్తి సీఎం అవడం నిజంగా ప్రజలు సిగ్గుపడాల్సిన విషయమన్నారు.

## లోకేష్ పాదయాత్రతో వైసిపిలో వణుకు

సత్యవేడు నియోజకవర్గం యువగళం క్యాంపు సైట్ నుండి టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి నసీర్ అహ్మద్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సజ్జా అజయ్ ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు అప్పలనాయుడు మాట్లాడుతూ జగన్ జఫ్పా బ్యాచ్ లోకేష్ పాదయాత్రపై విషం చిమ్ముతున్నారు. వైసీపీ ప్రభుత్వం విధించిన ఆంక్షలకు లోబడే మా పాదయాత్ర కొనసాగుతోంది. మీరెన్ని అడ్డంకులు సృష్టించినా మా పాదయాత్రకు విశేష స్పందన రావడం తాడేపల్లి ప్యాలెస్లో దాక్కున్నన పిల్లికి వణుకుపుడుతోందని అన్నారు. నసీర్ అహ్మద్ మాట్లాడుతూ.. యువతకు భరోసా, మహిళలకు ధైర్యం నింపేందుకే యువగళం పాదయాత్ర జరుగుతోందని అన్నారు. వైసీపీ పాలనలో అన్ని వర్గాలు మోసపోయాయి. 2019 ఎన్నికల్లో అమలుకు నోచుకోని హామీలను ఇచ్చి జగన్ రెడ్డి మోసం చేశారని అన్నారు. సజ్జా అజయ్ మాట్లాడుతూ వైసీపీ నాయకులందరికీ యువగళం పేరు వింటే గుండెల్లో దడ పుడుతోందని అన్నారు. యువగళం పాదయాత్ర ప్రారంభించిన నాటినుండి వైసీపీ పేటీఎం బ్యాచ్ పిచ్చికుక్కల్లా మొరుగుతున్నారని, రాష్ట్ర సంక్షేమం కోసం నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేస్తున్నారని అన్నారు. గుడివాడలో చీప్ క్వార్టర్ తాగే బొరంబోకు లోకేష్ పై పిచ్చివాగుడు వాగుతున్నాడని మండిపడ్డారు.

## అవినీతి చేయకుంటే రోజాకు ఎందుకంత భయం ?

రోజా దోపిడీపై టీడీపీ విచారణకు ఆదేశించడం ఖాయమని, అవినీతి చేయకుంటే రోజా తన ఆస్తులపై ఎందుకు సీబీఐ విచారణ కోరదు? రోజాది నోరుకాదు తాటిమట్ట అని నగరి టీడీపీ ఇన్ ఛార్జ్ గాలి భానుప్రకాశ్ అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా నిన్నపుత్తూరులో జరిగిన లోకేశ్ సభ, సభకు వచ్చిన జనాన్నిచూసి రోజాకు మతిభ్రమించిందనే చెప్పాలి. తమిళనాడు, బెంగుళూరు, హైదరాబాద్ నుంచి పుత్తూరుకు జనాల్ని తీసుకొచ్చా రని మంత్రి రోజా వితండ వాదం చేస్తోంది. రోజా ఇన్నాళ్లనుంచి కొండలు, గుట్టలు, అడవుల్లో ఉంటోందా? చంద్ర బాబు ఆస్తులపై ఎన్నివిచారణలు జరిగా యో తెలియకుండా మంత్రి ఎలా అయ్యిం దో? తనఆస్తులపై సీబీఐ విచారణ జరిపించండి అనికోరుతూ రోజా లిఖితపూర్వకంగా కేంద్రాన్ని కోరగలదా? అని ప్రశ్నించారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1922



బొమ్మగాని ధర్మబిక్షం జయంతి. కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా తరపున నల్గొండ నియోజకవర్గం ఎమ్.పి.గా లోక్‌సభ సభ్యులుగా పనిచేశారు.

మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



మూడవసారి మంత్రిగా...

20 సెప్టెంబర్ 1982 నుండి
09 జనవరి 1983 వరకు
సాంకేతిక విద్య,
భారతీయ వైద్య శాఖల
మంత్రిగా చేశారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

బుధవారం, 15 ఫిబ్రవరి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



పాన్ ఇండియా హీరో

1953లో ఎన్.టి.ఆర్ నటించిన చండీరాణి సినిమా తెలుగు, తమిళ మరియు హిందీ భాషలలో విడుదల అవ్వడం ద్వారా తొలి తెలుగు పాన్ ఇండియా హీరోగా ఎన్.టి.ఆర్ చరిత్ర సృష్టించారు.

- టి.డి. జనార్ధన్

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

## బడుగులకు తీరని అన్యాయం

సామాజిక, రాజకీయ, ఆర్థిక న్యాయం సాధించాలని, స్థితిగతులలోనూ అవకాశాలలోనూ ఉన్న అంతరాలను తొలగించాలని, బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టీల విద్యా, ఆర్థిక అవసరాలను తీర్చడంలో ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మన రాజ్యాంగ స్పష్టంగా చెబుతోంది. రాజ్యాంగం నిర్దేశించిన లక్ష్యాల సాధన దిశగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రక్షణ చట్టాలు, సంక్షేమ, అభివృద్ధి పథకాలను రూపొందించుకుంటూ వచ్చాయి. అవి వారి జీవితాలకు రక్షణగా మారాయి. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వెనుకబడిన వర్గాల అవసరాలను చూడాల్సిన బాధ్యత నుంచి అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం తప్పుకుంటున్నట్టు భావించాలి. వారి సంక్షేమాన్ని గాలికి వదిలేసిందనే చెప్పాలి. రాష్ట్రంలో అమలవుతున్న 27 ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలను రద్దుచేసి వారి రక్షణ కవచనాన్ని తొలగించే కుట్ర చేస్తోంది. ఈ విషయాన్ని ఎవరైనా ప్రశ్నిస్తే ఆ పథకాలు దుర్వినియోగమయ్యే అవకాశం ఉందని, అందువల్లే రద్దు చేస్తున్నట్టుసర్కారు సమర్థించుకుంటున్నది. తాము అమలు చేస్తున్న నవరత్నాల పథకాల్లో అత్యధిక లబ్ధిదారులు ఎస్సీ,ఎస్టీ లేనని కాబట్టి ఈ ప్రత్యేక పథకాల అవసరం లేదని వైసిపి సర్కారు వాదిస్తున్నది. గత మూడున్నర ఏళ్ల కాలంలో వారు అమలు చేస్తున్న ఏ పథకం చూసినా తాత్కాలిక అవసరాలను మాత్రమే తీరుస్తున్నాయి తప్ప, వారు సొంతంగా ఎదగడానికి ఉన్నత చదువులు చదువుకోవడానికో అవసరమైన ఆర్థిక సాయం మాత్రం అందించడం లేదు. ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్ ని మాల, మాదిగ, రెల్లికుల కార్పొరేషన్లుగా వైసిపి ప్రభుత్వం విడగొట్టింది. కానీ వాటికి నిధులు మాత్రం కేటాయించలేదు. కులాల వారీగా సంక్షేమ పథకాలు అమలు చేసే క్రమంలో కూడా ఈ కార్పొరేషన్‌లకు భాగస్వామ్యం కల్పించడం లేదు. వైసిపి తన పదవీకాలంలో ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ద్వారా ఒక్క రూపాయి ఆర్థిక సహాయం చేసిన దాఖలాలు లేవు ఓసి, బీసీలు మాదిరిగానే ఎస్సీ, ఎస్టీలు బ్యాంకు నుంచి సాధారణ రుణాలనే తీసుకుంటుంటే, ఆ రుణాలే కార్పొరేషన్ ఇచ్చినట్టు ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం విచారకరం. గతంలో సంక్షేమ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు చేసేవారు. రాయితీపై వృత్తిదారులకు ఆయా పథకాల ద్వారా సామాగ్రి అందించేవారు. అవన్నీ ఏమీ లేవు కార్పొరేషన్లకు నిధులు కేటాయించకుండా ఎస్సీ ఎస్టీ యువతకు ఉపాధి కల్పించే ప్రయత్నాలకు వైసీపీ సర్కార్ గండి కొడుతున్నది. స్వయం ఉపాధి పథకాలను నీరుగార్చి వారిని వ్యాపారంలో రంగంలోకి రాకుండా వైసిపి ప్రభుత్వం అడ్డుకుంటున్నది. అదేవిధంగా విదేశీ, విద్యా సహాయం ప్రస్తుతం పేద విద్యార్థులకు దక్కడం లేదు. నవరత్నాలతో వచ్చే డబ్బులు మూడు పూటలా అన్నం తినవచ్చు గాని రాజ్యాంగంలో చెప్పినట్టుగా సామాజిక, ఆర్థిక న్యాయం జరగడం మాత్రం కలే అవుతుంది. ఇటువంటి ప్రభుత్వం నుంచి బలహీన వర్గాలకు ఇంకేం న్యాయం జరుగుతుందో ఆలోచించవలసిన అవసరం ఉంది.

## 'విజన్'తోనే అభివృద్ధి సాధ్యమని నిరూపించిన చంద్రబాబు




శ్రీనివాస ప్రసాద్

పూర్తిగా పేదరికం లేని సమాజం, స్త్రీలు, పురుషులు, పిల్లలకు కేవలం అవసరాలు తీరడం మాత్రమే కాకుండా, సుఖ సంతోషాలతో జీవనం సాగించే ఉత్తమ సమాజం. కఠోరశ్రమ,నిజాయితీ, క్రమశిక్షణ, సమిష్టి ప్రయోజనం వంటి విలువల ఆధారంగా రూపుదిద్దుకునే విజ్ఞాన సమాజం. ఇది చంద్రబాబునాయుడు హయంలో రూపొందించిన 'విజన్' లక్ష్యం. 1998లోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజన్ 2020 డాక్యుమెంట్ రూపకల్పన చేసింది. దేశంలో ఈ తరహా విజన్‌ను రూపొందించుకున్న మొదటి రాష్ట్రంగా గుర్తింపు పొందింది. దాని స్ఫూర్తితో దాదాపు నాలుగేళ్ల తర్వాత కేంద్ర ప్రణాళికా సంఘం "ఇండియా విజన్ 2020" డాక్యుమెంట్ రూపొందించింది. విజన్ 2020 ద్వారా చంద్రబాబు నాయుడు దేశానికే దిక్సూచిగా మారారు. "పేదరికం నుంచి విముక్తి, వ్యాపార వాణిజ్యాలలో మహత్తరశక్తి, శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి, అందరికీ విద్య, ఆరోగ్యం 2020 నాటికి లేదా అంతకు ముందుగానే అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరించడం ఒక కల కాదు. చాలామంది భారతీయుల మనసుల్లో మాత్రమే మెదిలే విజన్ కూడా కాదు. అది మనమంతా కలసి స్వీకరించి విజయం సాధించాల్సిన ఒక మహత్కార్యం" అని విజన్ డాక్యుమెంట్‌పై అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం తన అభిప్రాయాన్ని వ్యక్తపరచారు. భావి తరాలు చంద్రబాబును గుర్తుంచుకునేందుకు ఈ ఒక్క విజన్ రూపకల్పన చాలు. అప్పట్లో ఆ విజన్ చూసి హేళన చేసినవారంతా, దాని ఫలితాలు చూసి కిమ్మనకుండా వుండి పోయారు. చంద్రబాబును కేవలం ఒక రాజకీయవేత్త గానే చూస్తే అంతకంటే ఆత్మవంచన ఇంకొకటి వుండదు. ఒక్క తెలుగుజాతి మాత్రమే కాదు. యావత్ దేశం గర్వించే దార్శనికుడు. అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న పరిణామాలను, ప్రపంచగమనాన్ని ముందే గ్రహించి, దాని ఒడిసిపట్టుకొని యువతకు అందించిన చంద్రబాబు తెలుగుజాతిని ప్రగతిపథంలో నిలిపారు. అమెరికా దేశం అభివృద్ధి చెందటానికి ఒకటిన్నర శతాబ్దకాలం పట్టింది. దక్షిణ కొరియా, తైవాన్, మలేషియా, సింగపూర్ వంటి దేశాలు అభివృద్ధి చెందడానికి కేవలం 30 సంవత్సరాలే పట్టింది. ఆయా దేశాలు అభివృద్ధి చెందటం వెనుక పట్టుదల, కృషి తో పాటు ఒక స్పష్టమైన విజన్ వుంది. దీనిని అధ్యయనం చేసిన చంద్రబాబు అందుబాటులో వున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన్ని వినియోగించుకొని, కేవలం ఒకటిన్నర దశాబ్దాలలోనే దేశం అభివృద్ధి చెందగలదన్న అంచనాకు వచ్చారు. అపారమైన సహజ వనరులు, శక్తి సామర్థ్యాలు, మానవవనరులు వున్నప్పటికీ, ఆలోచనా విధానంలో పేదరికం కారణంగానే వెనుకబడి పోతున్నట్టు చంద్రబాబు గుర్తించారు. దానిని పారద్రోలి, భవిష్యత్‌పై సానుకూల దృక్పథాన్ని వ్యాప్తి చేయాలనుకున్నారు. ఆ క్రమంలోనే ముందుగా ఆంధ్రప్రదేశ్‌లో తన మస్తిష్కంనుంచి రూపుదిద్దుకున్న 'విజన్ 2020' డాక్యుమెంట్‌ను రూపొందించి అమలు జరిపారు. ఆ విజన్‌ను అధికారంతో ముడిపెట్టకుండా చిత్తశుద్ధితో అమలుచేయటం వల్ల రాజకీయ పరుగుపందెంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నారు. అయినా ఆ విజన్ ఫలితాలు ఇప్పుడు విశ్వమంతా వెలుగులు విరజిమ్ముతున్నాయి.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

"ఎరువులు, పురుగుమందుల ధరలు మూడు రెట్లు పెంచేశారు...ఇలా అయితే రైతులు పంటలు ఏవిధంగా పండిస్తారు? నిత్యావసరాల ధరలను జగన్ ఆకాశానికెత్తేశాడు..అవి ఎప్పుడు దిగుతాయో తెలిసే పరిస్థితి లేదు.

- బత్యాల చెంగల్రాయుడు



## తుమ్మలపల్లి కళాక్షేత్రం పేరుమార్పు జగన్ పిచ్చికి పరాకాష్ట: కే.ఎస్.జవహర్



తుమ్మలపల్లి కళాక్షేత్రం పేరుమార్పు జగన్ పిచ్చికి పరాకాష్ట అని మాజీ మంత్రి కె.ఎస్. జవహర్ అన్నారు. పరిపాలనంటే పేర్లు మార్చడం కాదని జగన్ తెలుసుకోవాలన్నారు. నిన్న ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం పేరుమార్పు, నేడు తుమ్మలపల్లి కళాక్షేత్రం పేరుమార్పుతో జగన్ ఏం సాధించాలనుకుంటున్నాడు? అని ప్రశ్నించారు. దాతలమీద కోపంతో మహాకవి క్షేత్రయ్యపేరుతో ఉన్న తుమ్మలపల్లి కళాక్షేత్రం పేరుమార్చడం జగన్ పిచ్చికి పరాకాష్ట అనేచెప్పాలి. తనచర్యలతో కళల్ని కళాకారుల్ని జగన్ తీవ్రంగా అవమానించారన్నారు. తెలంగాణను చూసైనా జగన్ కళాకారుల్ని, కళలను, సంస్కృతీసంప్రదాయాలు గౌరవించడం నేర్చుకోవాలి." అని జవహర్ హితవు పలికారు.ముఖ్యమంత్రిస్థానంలో ఉండి సొంతబాబాయ్ హత్యకేసుని ఛేధించలేని జగన్, టీడీపీ వాస్తవాలతో విడుదలచేసిన 'జగనాసుర రక్తచరిత్ర' పుస్తకంపై విషంచిమ్ముతున్నాడని, పుస్తకమంతా అబద్ధాలమయమే అయితే, దానిపై ఎందుకువిచారణకు ఆదేశించడంలేదని, కొడాలి నాని వ్యాఖ్యలు వివేకాహత్యలో జగన్ పాత్రను బలపరుస్తున్నాయని ఆయన స్పష్టంచేశారు. " జగన్ భయానికి అడ్రస్‌గా మారాడు. ఆ భయంతోనే బాబాయ్‌ని చంపేశారన్నారు. జగన్ కున్న ఆ భయమే సొంతచెల్లిషర్మిల, తల్లివిజయమ్మలను రాష్ట్రం విడిచిపోయేలా చేసింది అన్నారు. హత్యలు, హత్యారాజకీయాలతో లబ్ధిపొందడం జగన్‌కు అవినీతితో అబ్బిన విద్య. సొంతతండ్రిని రిలయన్స్ వారు చంపారని నానాగగ్గోలు పెట్టి, ఆస్తులు ధ్వంసం చేయించి, అమాయకుల్ని బలితీసుకున్న జగన్, అధికారంలోకి రాగానే రిలయన్స్ సంస్థ అధినేత ముఖేశ్ అంబానీ చెప్పిన పరిమల్ నత్వానీకి వైసీపీ రాజ్యసభ సీటు ఇచ్చాడు. ఇప్పుడు తన అధికారంతో బాబాయ్‌ని చంపినవారిని కాపాడుతూ, రక్తసంబంధాన్ని వీధులపాలు చేశారని విమర్శించారు. జగనాసుర రక్తచరిత్ర పుస్తకంలో తప్పులుంటే జగన్ ఎందుకు విచారణకు ఆదేశించడం లేదు? పుస్తకంలో టీడీపీ అన్నివాస్తవాలే చెప్పింది. వివేకాహత్యలో జగనే సూత్రధారి, పాత్రధారని ఆధారాలతో సహా తేల్చేసినా కూడా మంత్రులు, వైసీపీనేతలు ఉడతఊపులతో ప్రజల్నిమభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. ముఖ్యమంత్రిగా ఉండి సొంతబాబాయ్ హత్యకేసుని జగన్ ఎందుకు ఛేధించలేకపోయాడు? అని సూటిగా ప్రశ్నించారు. హత్యతో తమకు సంబంధంలేకుంటే, జగన్ దంపతులు వారి కాల్ డేటాను ఎందుకు బయటపెట్టడంలేదు? వివేకాహత్యకేసునుంచి జగన్ దంపతులు తప్పించుకోలేరు. జగన్ అండ్ కో కనుసన్నల్లోనే హత్యజరిగిందని తేల్చిచెబుతున్నాం. వివేకాహత్యపై జగన్ మౌనం వీడకపోతే, ప్రజలంతా మౌనమే అర్థాంగీకారమని భావించాల్సి వస్తుందని హెచ్చరించారు.

## వైద్య రంగాన్ని భ్రష్టుపట్టించిన జగన్ : యనమల



వైద్య రంగాన్ని భ్రష్టు పట్టించిన ఘనత జగన్‌దే అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు ఆరోపించారు. రాష్ట్రంలో కీలక రంగాలైన విద్యా, వైద్య రంగాలు తిరోగమనంలో పయనిస్తున్నాయన్నారు. నాడు-నేడు కింద వైద్య రంగం అభివృద్ధికి వేల కోట్ల రూపాయిలు ఖర్చు చేస్తున్నామని ప్రచారార్భాటం చేస్తున్న జగన్ ఆచరణలో మాత్రం ప్రజారోగ్యాన్ని గాలికొదిలేసి జె ట్యాక్స్ వసూళ్లపైనే దృష్టి పెడుతున్నారని విమర్శించారు. నేషనల్ హెల్త్ మిషన్ నిధులనూ దారి మళ్లించడం దేనికి సంకేతం? పేదలన్నా వారి ఆరోగ్యమన్నా ముఖ్యమంత్రికి లెక్కలేదు. సోషల్ ప్రోగ్రెస్ ఇండెక్స్ ప్రకారం పేదలకు ప్రాథమిక వైద్యం అందించడంలో దేశవ్యాప్తంగా ఏపీ 23వ స్థానానికి దిగజారడం ఆరోగ్య రంగంపై జగన్ చిత్తశుద్ధిని తెలియజేస్తోందన్నారు. చంద్రబాబు గారి హయాంలో 2017-18లో నీతి ఆయోగ్ హెల్త్ ఇండెక్స్ ర్యాంకింగ్స్ ప్రకారం వైద్య రంగం అభివృద్ధిలో మన రాష్ట్రానికి 4వ స్థానం దక్కగా జగన్ సర్కారు నిర్లక్ష్యం కారణంగా 10వ స్థానానికి పడిపోయింది. ఇదేనా ఏపీ వైద్య రంగాన్ని దేశానికి ఆదర్శంగా నిలపడమంటే? గత తెలుగుదేశం హయాంలో పేదల ఆరోగ్య పరిస్థితి మెరుగుపరిచేందుకు చంద్రబాబు గారు 33 స్కీమ్స్ అమలు చేయగా జగన్ వాటన్నిటికీ తిలోదకాలు ఇవ్వడంతో పేదలకు మెరుగైన వైద్యం దూరమైంది. జగన్ నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వాసుపత్రులు నరక కూపాలను తలపిస్తున్నాయి. ఆస్పత్రుల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. దేశంలోనే అత్యున్నత వైద్య ప్రమాణాలు ఏపీలో ఉన్నాయని చెబుతున్న ముఖ్యమంత్రి ఆస్పత్రుల్లో సూది మందు , సిరంజీ, జ్వరం బిళ్లలు దొరకని పరిస్థితి ఎందుకు ఉందో సమాధానం చెప్పాలి. వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో నడిచే సామాజిక, ప్రాథమిక ఆస్పత్రుల్లో రోగులకు పట్టెడన్నం దొరని పరిస్థితి. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో వారు భోజనాలు పెట్టడం లేదు. వైద్య రంగంలో 40 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామంటున్న ముఖ్యమంత్రి మాటలే నిజమైతే ప్రభుత్వాసుపత్రుల్లో డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది కొరతు కారణాలేంటి? ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం పులివెందులలో 100 పడకల ప్రభుత్వాసుపత్రిలో నలుగురు వైద్యులు కూడా అందుబాటులో లేరంటే ఇక రాష్ట్రమంతటా పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో ఆరోగ్యశ్రీకార్డుదారులకు వైద్యం చేసేందుకు నెట్ వర్క్ ఆస్పత్రులు ముందుకు రావడంలేదు. 17 మెడికల్ కాలేజీల నిర్మాణం పేరుతో నాలుగేళ్లుగా అరచేతిలో వైకుంఠం చూపిస్తూనే ఉన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టి పేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు.

## లోకేశ్ పాదయాత్ర చేస్తుంటే వైసిపికి చెమటలు పడుతున్నాయి: ఇంటూరి నాగేశ్వరరావు:



మా యువనాయకుడు నారా లోకేష్ నడిస్తేనే వైసీపీ వాళ్లకు చెమటలు పడుతున్నాయని టిడిపి నేత ఇంటూరి నాగేశ్వరరావు ఎద్దేవా చేశారు. యువగళం పాదయాత్ర 19వ రోజు విజయవంతంగా కొనసాగుతోందని ఆయన అన్నారు.పాదయాత్రపై వైసీపీ నాయకులు అవాకులు,చెవాకులు పేలుతున్నారని అన్నారు.

2019ఎన్నికల్లో రాయలసీమ ప్రజలకు ఇచ్చిన హామీలేమయ్యాయి? వాటిని లోకేష్ నిలదీస్తున్నాడనే మీరు మా పాదయాత్రను అడ్డుకుంటున్నారని విమర్శించారు. యువతకు ప్రతియేటా జాబ్ క్యాలెండర్ ఇస్తానని తాడేపల్లి ప్యాలెస్ దొర హామీ ఇచ్చి, నేడు ప్యాలెస్ దాటి బయటకు రావడం లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రైతులను వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసింది. వ్యవసాయశాఖ మంత్రి కోర్టుల్లో దొంగతనం చేసే పనిలో బిజీగా ఉన్నారని మండిపడ్డారు. టీడీపీ హయాంలో డ్రిప్ ఇరిగేషన్ ఇస్తే..వైసీపీ అధికారంలోకి వచ్చాక దాన్ని పూర్తిగా రద్దు చేశారన్నారు. రాయలసీమ రైతులు పూర్తిగా సంక్షోభంలో మునిగిపోయారు..రైతు రాజ్యం అని ప్రకటనలు ఇస్తూ...రైతులను దగా చేసే కార్యక్రమాలను వైసీపీ అమలు చేస్తోందని విమర్శించారు. కొడాలి నాని ఆచ్చోసిన అంబోతులా అరుస్తున్నాడు...నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. మేం మా పార్టీ సంస్కారం..క్రమశిక్షణను పక్కనబెడితే నువ్వు రోడ్డుమీదకు రావాలంటే భయపడతావ్...గుర్తుపెట్టుకో అని హెచ్చరించారు. లోకేష్ పై విమర్శలు చేస్తే...మేం జగన్‌పై విమర్శల దాడి చేస్తాం..ఆ దాడిని మీరు తట్టుకోలేరన్నారు. రాష్ట్రంలో ఏ మూల చూసినా సైకో పోవాలి.. .సైకిల్ రావాలి అనే నినాదం మార్మోగుతోందన్నారు.

## జగన్ రాయలసీమ ద్రోహి: జీవీ రెడ్డి



జగన్ రాయలసీమ ద్రోహి అని జీవీ రెడ్డి వివమర్శించారు. రాయలసీమ ప్రాంతానికే న్యాయం చేయలేని జగన్ మిగతా ప్రాంతాలను ఏం ఉద్ధరిస్తారన్నారు. జగన్ సీఎం అయ్యాక రాయలసీమకు వచ్చిన అతిపెద్ద ప్రాజెక్టు తడికలతో కట్టిన బస్టాండు అని ఎద్దేవా చేశారు. సొంత గ్రామానికి బస్టాండ్ కూడా పూర్తిగా కట్టలేని వ్యక్తి మూడు రాజధానులు కడతానని ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. 2019డిసెంబర్ లో కడప స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తూ..ముఖ్యమంత్రి అయ్యాక శంకుస్థాపన చేస్తేనే విశ్వసనీయత అని జగన్ చెప్పాడు..3.8సంవత్సరాలైనా పూర్తికాలేదు..మరోసారి శంకుస్థాపన అంటున్నాడు ఇదేం విశ్వసనీయత జగన్ అని ప్రశ్నించారు. జగన్‌ది రెండు నాల్కల ధోరణి అని కడప స్టీల్ ప్లాంట్ రుజువుచేసిందన్నారు. ఏది నాశనం అయినా దాన్ని టీడీపీ పైనే నెట్టడం వైసీపీ వాళ్లకు, జగన్‌కు అలవాటైపోయిందన్నారు. వీళ్లు కడుపుకు అన్నం తింటున్నారా? మరేదైనా తింటున్నారా? అనే అనుమానం కలుగుతోందన్నారు. జగన్ చేతకానితనాన్ని నిలదీస్తే... టీడీపీ వైఫల్యం అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రూ.60వేలు కోట్లు పెట్టుబడులు తెచ్చి రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేస్తామని చెబుతున్నారు...కానీ రూ.6 కూడా జగన్ పెట్టుబడులు తీసుకురాలేరని ఆయన అన్నారు. టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను తాము చేసినట్లు వైసీపీ వాళ్లు ప్రకటనలు వేసుకుంటున్నారన్నారు. సాక్షికి ప్రజాధనాన్ని ఒక్కో ప్రకటనకు రూ.10కోట్లు ఇవ్వడానికి జగన్ ప్రకటనల మీద ప్రకటనలు వేస్తున్నారు...ఒక్క కార్యక్రమం కూడా కార్యరూపం దాల్చడం లేదని ఆరోపించారు. దళితులపైనే జగన్ సర్కార్ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడుతున్నారు.. మహిళలకు అన్యాయం జరిగితే గన్ కంటే ముందు జగన్ వస్తాడని మాట్లాడి...నేడు పరదాల చాటున దాక్కోవడం ఏంటి జగన్? అని ప్రశ్నించారు. పుంగనూరులో ఓం ప్రతాప్ అనే యువకుడు కల్తీమద్యంపై నోరెత్తాడని వైసీపీ వాళ్లు రాత్రికి రాత్రే చంపేశారన్నారు. జగన్ ద్రోహి అని రాయలసీమ ప్రజలంతా తెలుసుకోవాలన్నారు. జగన్ రెడ్డి చెప్పిన మూడు రాజధానులు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్...ఈ మూడు ప్రాంతాలకు ఏపీ నుండి ప్రజలు ఉపాధికోసం వలసలు వెళుతున్నారని ఎద్దేవా చేశారు. కనీసం ఇప్పటికైనా మంగళవారం మాటలు మానేసి...నాశనం చేసిన రాష్ట్రాన్ని ఇప్పటికైనా అభివృద్ధి చేయాలన్నారు. రాయలసీమకు జగన్ చేసిన ద్రోహాన్ని రాష్ట్రమంతా గమనించి రాయలసీమ ప్రజలు వైసీపీ కపట నాటకాలను తిప్పికొట్టాలన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

ఏదైనా అంశంపై వేలాది కుట్రలు జరిగినప్పటికీ సత్యం కచ్చితంగా వెలుగులోకి వస్తుంది. వారు(బీబీసీ) 2002 నుంచి మోదీని వెంటాడుతున్నారని. అయితే మోదీ ప్రతిసారీ మరింత బలపడి. మరింత ప్రజాదరణను పొందుతున్నారని తెలిపారు.

- అమిత్‌షా. కేంద్ర హోంమంత్రి



# మార్చిలో ఢిల్లీలో జి-20కి ముస్తాబు

## రూ.1000 కోట్ల బడ్జెట్ అంచనాలు




జి-20 సదస్సు కోసం ఢిల్లీ నగరాన్ని ముస్తాబు చేయడానికి వెయ్యి కోట్లకుపైగా రూపాయలు ఖర్చుచేయవలసి ఉంటుంది. సివిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అప్‌గ్రేడ్ చేయడంతో పాటు. నగర పాలక సంస్థ. ఎన్‌డిఎంసి వివిధ శాఖల ద్వారా సుందరీకరణ పనులు. ఇతర సన్నాహాలకు రూ. 1,084 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. రాబోయే నెలల్లో నగరంలో జరగనున్న జి- 20 సదస్సు. సంబంధిత కార్యక్రమాల సన్నాహకాల కోసం వివిధ ఢిల్లీ ప్రభుత్వ ఏజెన్సీలు రూ.1,000 కోట్లకు పైగా ఖర్చు చేయవచ్చని అంచనా వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మార్చిలో ప్రారంభమయ్యే జి-20 (గ్రూప్ ఆఫ్ 20) దేశాల ప్రధాన శిఖరాగ్ర సమావేశానికి. ఏడు ఇతర సంబంధిత కార్యక్రమాలకు ఢిల్లీ ఆతిథ్యం ఇవ్వనుంది.

జి-20 సదస్సు కోసం ప్రత్యేక అభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టేందుకు రూ.927 కోట్లు మంజూరు చేయాలని కోరుతూ ఈ నెల ప్రారంభంలో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా కేంద్రానికి లేఖ రాశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం. 26 ఢిల్లీ ప్రభుత్వ విభాగాలు. కేంద్ర ఏజెన్సీలు సమ్మిట్ కోసం సన్నాహాల్లో పనిచేస్తున్నాయి. పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (పిడబ్ల్యుడి). మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ (ఎంసిడి) మరియు ఎన్‌డిఎంసి ప్రధానంగా పౌర మౌలిక సదుపాయాల మెరుగుదల, సుందరీకరణ పనులతో అనుసంధానిస్తారు. దీనికోసం పీడబ్ల్యూడీ. ఎంసీడీ. ఎన్‌డీఎంసీలు వరుసగా రూ.448 కోట్లు. రూ.249 కోట్లు. రూ.78 కోట్లు వెచ్చించనున్నాయని ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. రోడ్లు. పేవ్‌మెంట్‌ల మరమ్మతులు. ప్రధాన రహదారులపై మీడియన్‌లు. పేవ్‌మెంట్లు. ట్రాఫిక్ ఐలాండ్‌ల సుందరీకరణ. లైటింగ్ పనులు. ఉద్యానవనం. ఎల్‌ఈడీ లైట్ల ఏర్పాటు. సందర్శకులు మరియు విదేశీ ప్రతినిధుల కోసం ఎలక్ట్రిక్ బస్సులు వంటివి శిఖరాగ్ర సమావేశం కోసం ప్రణాళిక చేశారు. నగర పాలక సంస్థ పర్యాటక శాఖ వివిధ కార్యక్రమాలు. కార్యక్రమాలను ప్లాన్ చేసింది. దీని కోసం 72 కోట్ల రూపాయల బడ్జెట్ అంచనా వేసినట్లు అధికారులు తెలిపారు.

# 18న దక్షిణాఫ్రికా చిరుతలు రాక



గత ఏడాది ఆగస్టులో ఈ దక్షిణాఫ్రికా చిరుతలను ఎయిర్‌లిఫ్ట్ చేయాలని భారత్ ప్లాన్ చేసింది. అయితే రెండు దేశాల మధ్య అధికారిక ట్రాన్స్‌లోకేషన్ ఒప్పందంపై సంతకం చేయడంలో జాప్యం జరిగింది. నెలల ఆలస్యం తర్వాత దక్షిణాఫ్రికా నుంచి 12 చిరుతలు ఎట్టకేలకు ఫిబ్రవరి 18 శనివారం మధ్యప్రదేశ్‌లోని కునో నేషనల్ పార్క్ (కెఎన్‌పి)కి చేరుకుంటాయి. ఇక్కడ అలాంటి ఎనిమిది మచ్చల చిరుతలను గతేడాది నమీబియా నుంచి తీసుకువచ్చినట్లు వన్యప్రాణుల నిపుణుడు తెలిపారు. రానున్న 12 చిరుతల్లో ఏడు మగవి. ఐదు ఆడవి ఉన్నాయి. శుక్రవారం సాయంత్రం దక్షిణాఫ్రికాలోని గౌటెంగ్‌లోని ఓఆర్ టాంబో అంతర్జాతీయ విమానాశ్రయం నుండి భారతీయ వైమానిక దళం (ఐఏఎఫ్) రవాణ విమానంలో వేల మైళ్ల దూరంలో ఉన్న భారత్‌కు ప్రయాణాన్ని ప్రారంభిస్తాయి.

# టీచర్లకు శిక్షణపై సీఎంకు గవర్నర్ లేఖ



సింగపూర్‌లో శిక్షణ కోసం టీచర్లను ఎంపిక చేయడాన్ని పంజాబ్ గవర్నర్ బన్వరీలాల్ పురోహిత్ తప్పుపట్టారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌కు లేఖరాశారు. ఉపాధ్యాయులను ఎంపిక చేసే విధానం, ఎంపిక ప్రక్రియ ప్రమాణాలు వివరాలను తనకు పంపాలని సిఎంను కోరారు. ఈ అంశంపై గవర్నర్, పంజాబ్ ప్రభుత్వం మధ్య ఉద్రిక్తతలు తలెత్తే పరిస్థితులు కనిపిస్తున్నాయి. గత రెండు వారాల్లో ప్రభుత్వం తీసుకున్న వివిధ నిర్ణయాలపై కూడా ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. పంజాబ్ గవర్నర్ , రాష్ట్ర ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వానికి మధ్య ఉద్రిక్తతలు పెరిగే అవకాశం ఉన్నందున, మాజీ ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌కు సోమవారం లేఖ పంపారు. శిక్షణ కోసం సింగపూర్‌కు పంపిన ఉపాధ్యాయులను ఎంపిక చేయడంలో పారదర్శకత.పంజాబ్ ఇన్ఫోటెక్ చైర్‌పర్సన్‌గా "కళంకిత" వ్యక్తిని నియమించడాన్ని గవర్నర్ బన్వరీలాల్ పురోహిత్ తన లేఖలో ప్రశ్నించారు.అతను ఆస్తి ఆక్రమణ మరియు కిడ్నాప్ కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. సింగపూర్‌లో శిక్షణ కోసం ఉపాధ్యాయులను ఎంపిక చేసే విధానంపై దాడి చేసిన గవర్నర్. మొత్తం ఎంపిక ప్రక్రియ యొక్క ప్రమాణాలు.వివరాలను తనకు పంపాలని సిఎంను కోరారు. దయ చేసి పంజాబ్ అంతటా విస్తృతంగా ప్రచు రించబడితే కూడా వివరాలు ఇవ్వండి. మొదటి బ్యాచ్ తిరిగి వచ్చిన ప్పటి నుండి వార్తల నివేదికల ప్రకా రం. దయచేసి ప్రయాణ. బోర్డింగ్ లాడ్జింగ్. శిక్షణ కోసం ఖర్చుల మొత్తం ఖర్చుల వివ రాలను నాకు తెలియ జేయండి. "అని లేఖలో పేర్కొన్నారు.

## పుల్వామా అమరవీరులకు ప్రధాని మోదీ నివాళులు

పుల్వామాలో సైనిక కాన్వాయ్‌పై జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమర జవాన్లకు మంగళవారం నాడు ప్రధాని నరేంద్ర మోదీ నివాళులర్పించారు. 2019 ఫిబ్రవరి 14వ తేదీన ఈ ఘటన జరిగింది. పుల్వామాలో మరణించిన మన వీరులను స్మరించుకుంటూ వారి అత్యున్నత త్యాగాన్ని ఎప్పటికీ మరచి పోలేమని మోదీ ట్వీట్ చేశారు. వారి ధైర్యసాహసాలు దీక్ష. అభివృద్ధి చెందిన భారత్‌ను నిర్మించేందుకు మనల్ని పురికొల్పుతాయని ట్వీట్ చేశారు.

## మాజీ జడ్జిని గవర్నర్‌గా నియమించడంపై చర్చ

పదవీ విరమణ చేసిన ఆరువారాల తర్వాత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అబ్దుల్ ఎస్ నజీర్‌ను గవర్నర్‌గా నియమించడం కాంగ్రెస్. బీజేపీల చర్చకు దారితీసింది. పదవీ విరమణ. మాజీ న్యాయశాఖ మంత్రి, బీజేపీకి చెందిన ప్రముఖుల్లో ఒకరైన దివంగత అరుణ్ జైట్లీ వ్యాఖ్యను కాంగ్రెస్ తన వాదనలో ఉదహరించింది. కానీ ఇప్పుడు న్యాయ మంత్రిత్వ శాఖను నిర్వహిస్తున్న కిరెన్ రిజిజు ట్వీట్ చేస్తూ, "వారు బాగా అర్థం చేసుకోవాలి. వారు ఇకపై భారతదేశాన్ని తమ వ్యక్తిగత దౌర్జన్యంగా పరిగణించలేరు" అని ట్వీట్ చేశారు. "గవర్నర్ నియామకంపై మొత్తం పర్యావరణ వ్యవస్థ మరోసారి పూర్తి స్వింగ్‌లో ఉంది. ఇప్పుడు. భారత్‌కు ప్రజలే మార్గనిర్దేశనం చేస్తున్నారని రిజిజు ట్వీట్‌లో పేర్కొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గవర్నర్లుగా నియమించిన ఆరుగురిలో అయోధ్య రామజన్మభూమి కేసు. నోట్ల రద్దు. ట్రిపుల్ తలాక్ వంటి అనేక సంచలనాత్మక తీర్పుల్లో భాగమైన జస్టిస్ నజీర్ ఒకరు.

## బీబీసీ ఆఫీసులపై ఐటీ సర్వే దాడులు

పన్ను ఎగవేత విచారణలో భాగంగా ఆదాయపు పన్ను శాఖ మంగళవారం ఢిల్లీ. ముంబైలోని బీబీసీ కార్యాలయాల్లో సర్వే నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. 2002 గుజరాత్ అల్లర్లు. భారతదేశంపై బ్రాడ్‌కాస్టర్ రెండు భాగాల డాక్యుమెంటరీని ప్రసారం చేసిన వారాల తర్వాత ఆశ్చర్యకరమైన చర్య జరిగింది. సంస్థ వ్యాపార కార్యకలాపాలకు సంబంధించిన పత్రాలు. దాని భారతీయ విభాగానికి సంబంధించిన పత్రాలను విభాగం పరిశీలిస్తోందని వారు తెలిపారు. సర్వేలో భాగంగా ఆదాయపు పన్ను శాఖ కేవలం కంపెనీ వ్యాపార ప్రాంగణాన్ని మాత్రమే కవర్ చేస్తుంది. దాని ప్రమోటర్లు లేదా డైరెక్టర్ల నివాసాలు. ఇతర స్థానాలపై దాడులు చేయదు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

దేశాన్ని సురక్షితంగా ఉంచేందుకు అవసరమైన ఎటువంటి చర్యలకైనా సిద్ధంగా ఉన్నామని ప్రజలు గ్రహించాలి. మా దేశ గగనతలాన్ని కాపాడుకునేందుకు టైఫూన్ యుద్ధ విమానాలను అప్రమత్తంగా ఉంచాం.
- రిషిసునాక్, బ్రిటీష్ ప్రధాని



# ప్రపంచాన్ని కలవరపెడుతున్న 'స్పై బెలూన్లు'



లండన్: ప్రస్తుతం ప్రపంచదేశాలను కలవరపెడుతోంది గూఢచర్య బెలూన్(స్పై బెలూన్) ప్రయోగం! అమెరికా, ఫ్రాన్స్, భారత్ తదితరదేశాలు ఈ బెలూన్ తమ గగనతలంలో కనిపిస్తున్నాయని ఆరోపిస్తున్నాయి. అన్ని దేశాల చూపుడు వేళ్లు చైనా వైపే ఈ అంశంలో చూపుతున్నాయి. ఇకప్పుడు చైనా ప్రపంచదేశాలతో సంబంధం లేకుండా, ఎవరి సాయం తీసుకోకుండా ప్రపంచదేశాల్లో అగ్రరాజ్యస్థానానికి చేరుకుంది. ఆయుధాలు, అణ్వస్త్రాల విషయంలో కూడా అగ్రరాజ్యంగా నిలిచిన అమెరికాను ప్రశ్నించేస్థాయికి చేరుకుంది. అయితే ప్రపంచదేశాలన్నీ తన గుప్పెట్లో ఉండాలని, ప్రపంచ శక్తిగా తాను నిలవాలనే ఏకైక లక్ష్యంతో ఇతరుల భూభాగాలు తనవేననే వాదనలు చేయడం, వీలైతే పొరుగుదేశాల భూభాగాలను ఆక్రమించుకోవాలని ప్రయత్నించడం, పలుదేశాలకు రుణాల పేరుతో ఆర్థిక సాయం చేస్తూ ఆ దేశాల ఆర్థిక వనరులను దెబ్బతీయడం వంటివి చేస్తూ ప్రస్తుతం స్పై బెలూన్‌ల ద్వారా గందరగోళ పరిస్థితులకు కారణమవుతోంది. ఇప్పుడు స్పై బెలూన్ల బెడదపై బ్రిటన్ కూడా స్పందించింది. సోమవారం కూడా చైనీస్ కోస్ట్ గార్డ్ నౌక ఫిలిప్పీన్స్ కోస్ట్ గార్డ్ నౌకను మిలిటరీ గ్రేడ్ లేజర్‌తో టార్గెట్ చేసిందని, దక్షిణ చైనా సముద్రంలో దాని సిబ్బందిలో కొంతమందిని తాత్కాలికంగా అంధుడిని చేసిందని. ఇది మనీలా సార్వభౌమ హక్కులను ఉల్లంఘించిందని ఫిలిప్పీన్స్ ఆరోపించింది. ఫిబ్రవరి 6న ఫిలిప్పీన్స్ తీర రక్షక నౌక అనుమతి లేకుండా చైనీస్ జలాల్లోకి చొరబడిందని, చైనా తీర రక్షక నౌకలు "నిగ్రహంతో" స్పందించాయని వాంగ్ చెప్పారు. ఇంగ్లండ్‌ను సురక్షితంగా ఉంచడానికి తాను ఏమైనా చేస్తానని బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ అన్నారు. చైనా గూఢచారి బెలూన్లు బ్రిటన్‌ను కూడా లక్ష్యంగా చేసుకోవచ్చని అనుమానిస్తున్న

## అమెరికా, చైనా పరస్పర ఆరోపణలు

నివేదికల మధ్య, దేశాన్ని సురక్షితంగా ఉంచడానికి "ఏదైనా చేస్తానని" బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ అన్నారు. ఒకవేళ బెలూన్ వంటివాటితో దేశభద్రతకు ఏదైనా ప్రమాదం ఏర్పడే పరిస్థితులేర్పడితే తాము ఏమి చేయడానికైనా సిద్ధంగా ఉన్నామని ఆయన ప్రకటించారు. దేశ భద్రతే ప్రధాన లక్ష్యం. తరువాతే మిగతావన్నీ అని ఆయన చెప్పారు. కాగా, గత ఏడాది నుంచి అమెరికా తన గగనతలంలో 10 ఎత్తైన బెలూన్‌లను అక్రమంగా ఎగురవేస్తోందని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఆరోపించింది. దక్షిణ కరోలినాకు దాటిన చైనా గూఢచారి బెలూన్‌ను యుఎస్ కూల్చివేసిన తర్వాత, ద్వైపాక్షిక సంబంధాలలో కొత్త సంక్షోభం ఏర్పడింది. ఇది దశాబ్దాలుగా కనిష్ట స్థాయికి చేరుకుంది.

## 'దైవదూషణ హత్య' కేసులో 75 మంది అరెస్టు

లాహోర్: పాకిస్థాన్‌లో దైవదూషణ చేశాడనే నెపంతో ఒక వ్యక్తిని హతమార్చిన కేసులో 75 మందిని పోలీసులు అరెస్టుచేశారు. పవిత్ర గ్రంథాన్ని అపవిత్రం చేయడమే కాకుండా దైవదూషణ చేశాడనే నెపంతో పాకిస్తాన్‌లోని నంకానా జిల్లా ప్రాంతంలోని వార్‌బర్టన్‌లో వారిస్ అలీ ఇస్సాను అనే వ్యక్తిపై కొంతమంది దాడి చేసి హత్యచేశారు. లాహోర్‌కు 80కిలోమీటర్ల దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దైవదూషణకు దిగాడనే ఆగ్రహంతో హతుడిని వివస్త్రగా వీధుల్లోకి లాక్కొచ్చి కొట్టి చంపారు. వారిస్‌ను చంపడం, పోలీసు సిబ్బందిపై దాడి చేసి స్టేషన్‌ను ధ్వంసం చేసినందుకు పాకిస్థాన్ శిక్షాస్మృతిలోని వివిధ సెక్షన్ల కింద 800 మంది అనుమానితులపై ఎఫ్ఐఆర్ నమోదైంది. సీసీటీవీ కెమెరాల ఆధారంగా ఇప్పటి వరకు 75 మందిని అరెస్టు చేశామని నన్కానా సాహిబ్ జిల్లా పోలీసు అధికారి (డిపిఓ) అసిమ్ ఇఫ్తికార్ తెలిపారు.

## బెయిలౌట్‌కు బదులు భారీ వడ్డింపులకు సిద్ధం




ఇస్లామాబాద్: భారీ బెయిలౌట్ కోసం నగదు కొరతతో ఉన్న పాకిస్థాన్ ఈ నెలలో 170 బిలియన్ రూపాయల కొత్త పన్నులను విధించనుందని అధికారులు, విశ్లేషకులు చెప్పారు. కొత్త పన్నులు దేశ ద్రవ్యోల్బణాన్ని వేగవంతం చేయగలవని వారు హెచ్చరించినప్పటికీ 6 బిలియన్ డాలర్ల విలువైన 2019 ఒప్పందంలో కీలకమైన 1.1 బిలియన్ అమెరికన్ డాలర్ల మేరకు రుణం విడుదల చేయడంలో అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ఆలస్యం చేసిన తర్వాత ఆర్థికవేత్తలు, రాజకీయ విశ్లేషకుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. నిబంధనలను పాటించడంలో పాక్ వైఫల్యం కారణంగా డిసెంబర్ నుంచి రుణసాయం నిలిపివేశారు. పాకిస్థాన్ ఐఎంఎఫ్‌ల మధ్య తాజా రౌండ్ చర్చలు శుక్రవారం ముగిశాయి. కొత్త పన్నులు విధించడం సహా చర్యలను ఫండ్ సిఫార్సు చేసింది. ఎక్కువ పన్నులు విధించడం అంటే పాకిస్థాన్‌లో ఇప్పటికే అధిక ఆహారం, ఇంధన ఖర్చులు తడిసి మోపెడవుతున్న నేపథ్యంలో మరింత కఠినమైన రోజులు రానున్నాయని అర్థం. పాక్‌కు ప్రస్తుతం ఇంతకుమించి మార్గం లేదని ప్రముఖ ఆర్థికవేత్త ఎహ్తెషామ్ ఉల్ హక్ అన్నారు.

## ప్రభాకరన్‌పై ప్రచారం ఒక జోక్: శ్రీలంక



కొలంబో: ఎల్‌టీటీఈ నాయకుడు జీవించి ఉన్నాడనే ప్రచారాన్ని శ్రీలంక నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. 2009లో ద్వీప దేశం శ్రీలంక సైన్యం చేతిలో హతమైన ఎల్టిటీఈ అగ్రనేత వేలుపిళ్లై ప్రభాకరన్ ఇంకా బతికే ఉన్నాడని తమిళ జాతీయవాద అగ్రనేత చేసిన వాదనను శ్రీలంక సోమవారం "జోక్"గా తోసిపుచ్చింది. తమిళనాడులోని ప్రముఖ జాతీయవాద నాయకుడు పజా నెడుమారన్ తంజావూరులో విలేకరులతో మాట్లాడుతూ, లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్‌టీటీఈ) నాయకుడు 'బాగా ఉన్నారని', ఆయన ఇప్పుడు ప్రజల ముందుకు వచ్చేందుకు అనుకూలమైన వాతావరణం నెలకొని ఉందని అన్నారు. నెడుమారన్ వాదనను శ్రీలంక రక్షణ మంత్రిత్వ శాఖ జోక్‌గా తోసిపుచ్చింది. "ప్రభాకరన్ 2009 19 మే 19న హతమారాడని నిర్ధారణైంది. డీఎన్ఏ దాన్ని నిరూపించింది. కల్నల్ నలిన్ హెరాత్ నేతృత్వంలో జరిగిన దాడిలో మరణించా"డని శ్రీలంక రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి చెప్పారు. 1983లో ప్రారంభమైన తీవ్ర పోరాటంలో శ్రీలంక సైన్యం మే 2009లో ద్వీప దేశంలో దాదాపు మూడు దశాబ్దాల క్రూర అంతర్యుద్ధాన్ని ఎల్‌టీటీఈ నేతలు హతమార్చడంతో ముగించింది. శ్రీలంక ఉత్తర మరియు తూర్పు ప్రావిన్సులలో తమిళుల కోసం స్వతంత్ర రాష్ట్రం కోసం ఎల్‌టీటీఈ సాయుధ పోరాట మార్గాన్ని అనుసరించింది. ప్రభాకరన్‌ను శ్రీలంక సైన్యం హతమార్చిన ఖచ్చితమైన తేదీ తెలియనప్పటికీ, అతని మరణాన్ని 2002 మే 19గా ప్రకటించారు. 26 ఏళ్ల యుద్ధం ముగిసినట్లు 2009 మే 18న అప్పటి అధ్యక్షుడు మహింద రాజపక్సే ప్రకటించారు.
ఇందులో లక్ష మందికి పైగా ప్రజలు మరణించారు. లక్షలాది మంది శ్రీలంక ప్రజలు, ప్రధానంగా మైనారిటీ తమిళులు దేశంలో, విదేశాల్లో శరణార్థులుగా నిరాశ్రయులయ్యారు ఎల్‌టీటీఈ చేతుల్లో హతమారిన వారిలో భారతీయులు కూడా ఉన్నారు. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ హత్యకు కూడా ఎల్‌టీటీఈయే కారణం.

## 35వేలు దాటిన భూకంప మృతుల సంఖ్య



అంకారా: టర్కీ, సిరియా గతవారం సంభవివంచినభూకంపంలో మృతుల సంఖ్య పెరుగుతూనే ఉంది. శిథిలాల తొలగింపు నేపథ్యంలో మృతుల సంఖ్య గంటగంటకూ పెరుతూనే ఉంది. సోమవారం నాటికి ఆ సంఖ్య 35,000 దాటింది. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం టర్కీలో 31,643 మంది, సిరియాలో 3,581 మంది మరణించినట్లు అధికారులు, వైద్యులు తెలిపారు.

## మిచి'గన్' కాల్పులు: ఒకరి మృతి

మిచిగాన్ స్టేట్ యూనివర్శిటీ (ఎంఎస్‌యూ)లో జరిగిన కాల్పుల్లో కనీసం ఒకరు మరణించారు. అనేక మంది వ్యక్తులు గాయపడినట్లు అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందంటున్నారు. ముసుగు ధరించిన వ్యక్తి ఈ కాల్పులకు తెగబడ్డాడని. అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టామని ఎంఎస్‌యూ పోలీసులు తెలిపారు. ఒక వ్యక్తి మరణించినట్లు కళాశాల ప్రతినిధి ఒకరు డెట్రాయిట్ న్యూస్‌కి ధ్రువీకరించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

పాలకూరలో పోషకాలు ఎన్నో ఉన్నాయి. పాలకూరలో ఎన్నో ఆరోగ్యకరమైన బెనిఫిట్స్ ఉన్నాయి. రోగనిరోధకశక్తి పెరుగుదలకు, ఎముకలపుష్టికి ఎంతగానో సహాయపడుతుంది. పాలకూరను మహిళల సూపర్‌ఫుడ్ అని పిలుస్తుంటారు.



# అమ్మలకు అండగా నిలుస్తూ...

ప్రసవం తర్వాత చాలా మంది తల్లులు శారీరక మార్పులు, బరువు పెరగడం, నిద్రలేమి, ఒత్తిడికి గురవడం.. వంటి మార్పులు రావడం జరుగుతుంది. దీనికి విరుగుడు ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై స్వయంగా శ్రద్ధ చూపడమే అంటున్నారు వదోదరకు చెందిన ప్రియాంక కపూర్. స్వయంగా ఈ సమస్యను ఎదుర్కొన్న ఆమె తనలాంటి తల్లులు ఈ సమాజంలో ఎంతోమంది ఉన్నారని గ్రహించి వారికి అండగా నిలబడాలని నిర్ణయించుకున్నారు.

కొత్తగా తల్లైన మహిళలకు శారీరక, మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచే ముఖ్యోద్దేశంతో 'మామ్స్ ఆఫ్ వదోదర' పేరుతో 2018లో ఓ ఆన్‌లైన్ కమ్యూనిటీని ప్రారంభించింది ప్రియాంక. తొలుత 10 మందితో మొదలైన ఈ సోషల్ మీడియా కమ్యూనిటీలో ఇప్పుడు ఐదు వేలకు పైగా క్రియాశీల సభ్యులున్నారు. కొత్తగా తల్లైన మహిళలు తమ ప్రసవానంతర ఒత్తిళ్లు, ఇతర సమస్యల గురించి ఈ వేదికగా తోటి మహిళలతో పంచుకోవచ్చు.. తమకు తెలిసిన చిట్కాలు, పరిష్కార మార్గాల గురించీ వారికి వివరించచ్చు. 'ఒక మహిళ సమస్య మరో మహిళకే అర్థమవుతుందనేది నా నమ్మకం. పైగా మహిళలే తోటి మహిళల్లో చైతన్యం తీసుకురాగలరు. మామ్స్ ఆఫ వదోదర కమ్యూనిటీ ముఖ్యోద్దేశమిదే! ప్రసవానంతర ఒత్తిళ్లను ఎదుర్కొనే తల్లులు తమ సమస్యల గురించి పంచుకోవడానికి మేం వివిధ కార్యక్రమాలు ఏర్పాటుచేస్తాం. వారిలో ఉన్న ఈ సమస్యను దూరం చేయడానికి ఫిట్‌నెస్ యాక్టివిటీస్, సాహస క్రీడలు, మారథాన్లు.. వంటివి నిర్వహిస్తాం. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంత ముఖ్యమో పలు సెషన్స్ ద్వారా అవగాహన కల్పిస్తాం.' అంటూ తన ఆన్‌లైన్ కమ్యూనిటీ సేవల గురించి చెప్పుకొచ్చారీ సూపర్ మామ్.

**వాస్తవాలు**

'ప్రసవానంతర ఒత్తిడిని ఎదుర్కొన్నా. నాలాగే చాలామంది మహిళలు ఈ దశను మౌనంగా భరిస్తున్నట్లు నాకు అర్థమైంది. అయితే దీనివల్ల సమస్య పెరుగుతుందే తప్ప తగ్గదు.. పైగా ఇలాంటి వాటి గురించి నలుగురితో పంచుకుంటే మానసిక ఉపశమనం కలుగుతుంది.. సమస్యకు పరిష్కారమూ దొరకచ్చు.. అందుకే కొత్తగా తల్లైన మహిళలందరికీ తోడుగా నిలవాలనుకున్నా..'
- ప్రియాంక.





**ప్రశ్న సమాధానం**

## మొటిమలు మళ్లీ మళ్లీ వస్తున్నాయా?

చర్మంలో విడుదలయ్యే నూనెలు, మృతకణాలు చర్మరంధ్రాలను మూసేయడం వల్ల మొటిమలు వస్తుంటాయి. టెస్టోస్టిరాన్ స్థాయిలు పెరగడం, పి-యాక్నే పరిధి పెరగడం, పీసీఓఎస్ ఉన్నా ఇవి రావడం సహజమే! కొన్నిరకాల ఆరోగ్య సమస్యలు, ఒత్తిడి, తరచూ హెల్మెట్ పెట్టుకోవడం, మేకప్ సరిగా శుభ్రం చేసుకోకపోవడం కూడా యాక్నేకి కారణాలే. చిప్స్, గ్లుటెన్ ఎక్కువగా ఉన్నవి, పాలపదార్థాలు, సోడా వంటివి బాగా తీసుకుంటున్నారేమో చూసుకోండి. ఇవి సమస్యను పెంచుతాయి. తక్కువ మొత్తంలో ఉంటే బెంజైల్ పెరాక్సైడ్, క్లిండమైసిన్, సాల్సిలిక్ యాసిడ్ ఉన్న టాపికల్ క్రీములు రాస్తే సరిపోతుంది. మధ్యస్థంగా అంటే చీముతో కూడి ఉంటే ఈ క్రీములతోపాటు ఎజిత్రోమైసిన్, డాక్సిసైక్లిన్, మినోసైక్లిన్ లాంటి ఓరల్ బయాటిక్స్ కూడా తీసుకోవాలి.

## పోషకాలతో పాటు జీర్ణశక్తిని పెంచే క్యారెట్ ఖీర్

క్యారెట్‌తో ఎన్నో ఎన్నో పోషకాలు అందుతాయని అందరికీ తెలుసు. ముఖ్యంగా జీర్ణశక్తిని మరింతగా వృద్ధి చేస్తుందని డాక్టర్లు సలహాలు ఇస్తుంటారు. అయితే రొటీన్‌గా కాకుండా కొంచెం వెరైటీగా క్యారెట్‌తో ఖీర్‌ను చేస్తే అందరూ ఎంతో ఇష్టంగా తినేస్తారు. ఎలా చేయాలో చూద్దాం.

**వంటింటి చిట్కా**

**కావాల్సిన పదార్థాలు**

ఒక కప్పు క్యారెట్ తురుము
1/2 లీటర్ పాలు, 2 టీ స్పూన్స్ నెయ్యి
100 గ్రాములు కోవా, ఒక కప్పు పంచదార, 25 గ్రాములు డ్రైఫ్రూట్స్
1/2 టీ స్పూన్ యాలకుల పొడి

స్టౌవ్ మీద బాణలి పెట్టి కొద్దిగా నెయ్యివేసి వేయించాలి. నెయ్యి కాగిన తర్వాత డ్రైఫ్రూట్స్ వేసి ఉడికించి, పక్కన పెట్టాలి. అలాగే క్యారెట్ తురుమును కూడా చేయాలి. తర్వాత బాణలిలో కొద్దిగా పాలు పోసి మరిగించుకోవాలి. పాలు మరుగుతుండగానే అందులో కోవా కలుపుతూ వుండాలి. అలా పాలను 10 నిముషాలు ఉడికించిన తర్వాత అందులో వేయించి ఉంచిన క్యారెట్ తురుమును, పంచదార వేసి మిక్స్ చేస్తూ మరో 10 నిమిషాలు వేయించాలి. ఇలా వేడి చేసిన అనంతరం క్రిందకు దించేముందు ఇదివరకు వేయించిన డ్రైఫ్రూట్స్‌తో గార్నిష్ చేసుకోవాలి. అంతే క్యారెట్ ఖీర్ రెడీ.



**హెల్ప్ డెస్క్**

## రాత్రి అతిగా తింటే హార్మోన్ల వ్యవస్థ గందరగోళం

డార్క్ చాక్లెట్ వల్ల మూడ్స్ మెరుగవుతాయని చాలామందికి తెలుసు. డార్క్ చాక్లెట్ తయారీకి ఉపయోగించే కోకో ఎండార్ఫిన్‌లను విడుదల చేయడంలో సహాయపడుతుంది. పెరుగు వంటి ప్రోబయోటిక్స్, ఇడ్లీ/దోస వంటి పులియబెట్టిన ఆహారాలు, మజ్జిగ వంటి వాటిని భోజనంలో చేర్చుకోవాలి. ఎందుకంటే ఇవి మానసిక స్థితిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. సాయంత్రం అవ్వగానే అలసిపోవడం చాలామంది విషయంలో జరుగుతుంది. ఆ సమయంలో హార్మోన్ల స్థాయిని పెంచడానికి ఒక చిన్న కప్పు కాఫీ తాగచ్చు. రోజువారీ ఆహారంలో బత్తాయి, అరటిపండు, పప్పు ఎక్కువగా చేర్చుకోవాలి. రాత్రిపూట పడుకోవడానికి అరగంట ముందు గోరువెచ్చని పాలు తాగడం మంచిది. మంచి నిద్ర పడుతుంది. అతిగా తినడం మానుకోవాలి. అతిగా తింటే హార్మోన్ల వ్యవస్థ గందరగోళం అవుతుంది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## చిత్రం

"నేను తొలిసారి ప్రేమలో పడింది మా అమ్మతోనే. ఎంతో స్వచ్ఛమైన ప్రేమది. ఎప్పటికీ మారిపోనిది. ఆ ప్రేమ ఇప్పటికీ ఎప్పటికీ అలా కొనసాగుతూనే ఉంటుంది."
– పూజా హెగ్డే





**30**

కొరటాల శివ దర్శకత్వంలో వస్తున్న ఎన్టీఆర్ 30 సినిమాలో తమిళ స్టార్ హీరో విక్రమ్ నటిస్తున్నట్లు వార్త సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది.



### నయన్–మాళవిక మాటల యుద్ధం

నయనతార, యువ కథానాయిక మాళవికా మోహనన్ మధ్య గత కొన్ని మాసాలుగా కోల్డ్‌వార్ నడుస్తున్నది. నయనతారను లక్ష్యంగా చేసుకొని పరోక్షంగా విమర్శలు చేస్తున్నది మాళవికా మోహనన్. 'కనెక్ట్' చిత్రంలో నయనతార ఆసుపత్రి సన్నివేశాల్లో కూడా హెవీ మేకప్‌తో కనిపించిందని, ఆ సీన్ చాలా కృత్రిమంగా అనిపించిందని కొద్ది రోజుల క్రితం మాళవిక వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఆమె మాటలపై తీవ్రంగా ప్రతిస్పందించింది నయనతార. 'కనెక్ట్' పక్కా కమర్షియల్ చిత్రం కాబట్టి దర్శకుడు సూచనల మేరకే నటించానని. చిన్న చిన్న విషయాల్ని భూతద్దంలో చూడొద్దని హెచ్చరించింది.



### బాలీవుడ్ హిట్ సాంగ్‌కు రామ్‌చరణ్ అదిరిపోయే స్టెప్పులు

'ఆర్ఆర్ఆర్'లో చరణ్ నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ప్రస్తుతం అదే జోష్‌తో శంకర్‌తో ఆర్సీ15ను పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ప్రస్తుతం చిత్రబృందం ఓ సాంగ్‌ను చిత్రీకరిస్తున్నారు. ఈ పాటకి బాలీవుడ్ స్టార్ కొరియోగ్రాఫర్ గణేష్ ఆచార్య మాస్టర్ స్టెప్స్ కంపోజ్ చేస్తున్నాడు. కాగా ఈ పాట షూట్ గ్యాప్ లో గణేష్ మాస్టర్‌తో కలిసి చరణ్ 'మైన్ ఖిలాడీ తు అనారి' సాంగ్‌కు స్టెప్పులు వేశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. ఈ వీడియో చూసి మెగా అభిమానులు ఖుషీ అవుతున్నారు. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఆర్సీ15'మూవీలో చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్నాడు.

## క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా రెండో టెస్ట్ మ్యాచ్ ఫిబ్రవరి 17 నుంచి జరగనుంది.



### శ్రేయాస్ అయ్యర్ రెండో టెస్టుకూ డౌటే?

ఆస్ట్రేలియాతో శుక్రవారం ప్రారంభంకానున్న రెండో టెస్టుకు కూడా శ్రేయాస్ అయ్యర్ దూరంకానున్నాడు. నడుము నొప్పితో బాధపడుతున్న అతను తొలి టెస్టులో ఆడలేదు. ప్రస్తుతం బెంగూళురులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో రిహాబిలిటేట్ అవుతున్నాడు. ఢిల్లీలోని ఫిరోజ్‌షా కోట్లా స్టేడియంలో రెండో టెస్టు జరగనుంది. ట్రైనర్ ఎస్ రజినీకాంత్ శిక్షణలో రిహాబ్ ప్రోగ్రామ్‌కు చెందిన కొన్ని వీడియోలను అయ్యర్ ఇటీవల పోస్టు చేశాడు. కొన్ని స్వదేశీ మ్యాచ్‌లు ఆడిన తర్వాతే అయ్యర్‌ను మళ్లీ జాతీయ జట్టులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

**నేటి మ్యాచ్‌లు**

వెస్టిండీస్ ఉమెన్ x ఇండియా ఉమెన్
(సా.6.30 నుంచి)

# డబ్ల్యూపీఎల్ వేలంలో టాప్ 10 ప్లేయర్స్ ఎవరంటే?



మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)వేలంలో ఆల్‌రౌండర్లు, హిట్టర్లు భారీ ధర పలికారు. బీసీసీఐ తొలిసారిగా నిర్వహిస్తున్న డబ్ల్యూపీఎల్ వేలంలో భారత ఓపెనర్ స్మృతి మంధాన రికార్డు సృష్టించింది. అత్యంత ఖరీదైన ప్లేయర్‌గా నిలిచింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రూ.3.40 కోట్ల భారీ ధరకు ఈ స్టార్ క్రికెటర్‌ను కొనుగోలు చేసింది. ముంబైలో జరుగుతున్న ఈ వేలంలో ఆరుగురు భారత క్రికెటర్లు భారీ ధర పలికారు. దీప్తి శర్మ అత్యధిక ధర దక్కించుకున్న రెండో ఇండియన్ క్రికెటర్‌గా రికార్డు సాధించింది. టాప్ 10లో ఉన్న ప్లేయర్స్ ఎవరంటే..?

1. స్మృతి మంధాన (భారత్) రూ.3.40 కోట్లు - రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు
2. అష్లీ గార్డ్‌నర్ (ఆస్ట్రేలియా) రూ.3.20 కోట్లు - గుజరాత్ జెయింట్స్
3. సీవర్ నటాలియె (ఇంగ్లండ్)రూ3.20 కోట్లు - ముంబై ఇండియన్స్
4. దీప్తి శర్మ (భారత్) రూ.2.60 కోట్లు -యూపీ వారియర్స్
5. జెమీమా రోడ్రిగ్స్ (భారత్) రూ.2.20 కోట్లు - ఢిల్లీ క్యాపిటల్స్
6. షఫాలీ వర్మ (భారత్) రూ.2 కోట్లు - ఢిల్లీ క్యాపిటల్స్
7. బేత్ మూనీ (ఆస్ట్రేలియా) రూ.2 కోట్లు - గుజరాత్ జెయింట్స్
8. రిచా ఘోష్ (భారత్) రూ.1.9 కోట్లు - రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు
9. హర్మన్‌ప్రీత్ కౌర్ (భారత్) రూ.1.8 కోట్లు - ముంబై ఇండియన్స్
10. సోఫీ ఎక్లెస్టోన్ (ఇంగ్లండ్) రూ.1.8 కోట్లు- యూపీ వారియర్స్

# కేటీఆర్ సారూ... దీనికేమంటారూ?

**వేములవాడ ప్రభుత్వ కళాశాల దుస్థితిపై ధ్వజమెత్తిన టి.ఎన్.ఎస్.ఎఫ్**





తెలంగాణ రాష్ట్రంలో విద్యకు పెద్దపీట వేస్తున్నామని గొప్పలు చెప్పుకునే మంత్రి కేటీఆర్ తన సొంత జిల్లాలోని వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల దుస్థితికి ఏం సమాధానం చెబుతారని తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ ప్రశ్నించింది. టి ఎన్ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు వేములాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు, విద్యార్థుల సమస్యలపై మంగళవారం పరిశీలన జరిపారు. అనంతరం కళాశాల స్థితిగతులపై వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. వేములవాడ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారని చెప్పారు. ఫ్యాంలు, బెంచీలు, మరుగుదొడ్లు, సరిపడా తరగతి గదులు, ల్యాబ్ పరికరాలు లేవని, కళాశాల నిర్వహణకు సరిపడా ప్రభుత్వం నిధులు కేటాయించటం లేదన్న విషయాలు తమ దృష్టికి వచ్చాయని టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిన తర్వాత ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి ప్రయివేటు కార్పొరేట్ విద్యాసంస్థలను పెంచి పోషిస్తున్నారని వారు ఆరోపించారు. తెలంగాణ ఏర్పాయిన తొమ్మిది సంవత్సరాలలో విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలలో మార్పు తేలేక పోయారని, అయితే రూ. 4.33 లక్షల కోట్లు అప్పులు చేసి అప్పుల తెలంగాణ గా మిగిల్చారని వారు తెలిపారు. తెలంగాణ అంటే గజ్వేల్, సిద్ధిపేట, సిరిసిల్ల మాత్రమే కాదని, రాష్ట్రంలో మీలిన నియోజకవర్గాలలో కూడా ప్రభుత్వ విద్యార్థులకు సరిపడా కనీస సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. రానున్న వారం రోజుల్లో వేములవాడ ప్రభుత్వ కళాశాల విద్యా సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన చేపట్టనున్నట్లు టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకుడు రవీందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు పులి రాంబాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు ముప్పిడి శ్రీధర్, మైనారిటీ నాయకులు వలీ మహమ్మద్, చేనేత కార్మిక విభాగం నాయకులు రిక్కమల్ల మనోజ్, టి ఎన్ ఎస్ ఎఫ్ పార్లమెంట్ నాయకులు రేగ ప్రశాంత్, శ్రీకాంత్, నవీన్, గణేశ్, అమరేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# ఇంటింటికి టిడిపి కార్యచరణపై చర్చ



తెలంగాణలో త్వరలో చేపట్టనున్న ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి పార్టీ శ్రేణులు సమాయత్తం అవుతున్నాయి. వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలం కరివారిగూడెం లో మంగళవారం పార్టీ నాయకులు సమావేశమై కార్యక్రమానికి సంబంధించిన కార్యాచరణపై చర్చించారు. అదేవిధంగా గ్రామ, మండల, బూత్ స్థాయిలో ఏర్పాటుచేయనున్న కమిటీలపై అభిప్రాయాలు సేకరించారు. ఎటీయార్ విగ్రహాలు ఏయే ప్రాంతాలలో ఏర్పాటు చేయాలనే విషయంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కమిటీ సభ్యులు గూగులోత్ సుబ్బరావు నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, గుత్తా సీతయ్య తదితరులతో పాటు జూలూరుపాడు మండల నాయకులు పాల్గొన్నారు.



# అసలు సినిమా ముందు ముందు చూపిస్తా

(మొదటిపేజి తరువాయి)

ఆరోపించారు. సీఎం ఇంటి సమీపంలో హత్య జరగడం ఇది రెండో ఘటన అని తెలిపారు. చంద్రబాబు మానవత్వం ఉన్న నాయకుడు, జగన్ ఒక 420 అని లోకేష్ విమర్శించారు. ఈ 420 జగన్ సీఎం అయ్యాక మహిళలు, రైతులు, ఉద్యోగులు, యువతను మోసం చేశాడన్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు 40 వేల పరిశ్రమలతో 6 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చారని చెప్పారు. జగన్ ఇచ్చిన హామీలు ఒక్కటైనా నిలబెట్టుకున్నాడా.? అందుకే 420 అని పేరు పెట్టా అని తెలిపారు. 25 ఎంపీలిస్తే ఢిల్లీని గడగడలాడిస్తా అన్నాడు, కానీ మోడీని చూస్తే ఉచ్చ పోసుకుంటున్నాడన్నారు. జగన్ చేతకాని తనంతో రాయలసీమకు అన్యాయం జరుగుతున్నదని చెప్పారు. అమరరాజా, రిలయన్స్ వంటి పరిశ్రమలను తెలంగాణా కు తరిమేయటం వల్ల వేలాదిమంది ఉద్యోగావకాశాలు కోల్పోయారన్నారు. ఈ 420 సీఎం యువతనే కాదు..ఆడపడుచులను కూడా మోసం చేశాడని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు 45 ఏళ్లకే పెన్షన్ ఇస్తా అన్నాడు. ఇస్తున్నాడా? లేదు. సంపూర్ణ మద్యనిషేధం చేసాకే ఓట్లు అడుగుతా అన్నాడు. మద్య నిషేధం చేశాడా? మద్యనిషేధం చేయకపోగా కల్తీ మద్యం పారిస్తున్నాడు. వాళ్లే తయారు చేసి, వాళ్లే బాటిల్ లో నింపేస్తున్నారని విమర్శించారు. ఓతాత వచ్చి జగన్ మద్యం తాగిన 3 నెలలకు డయాలసిస్ కు వచ్చానన్నాడని లోకేష్ చెప్పారు.

మంత్రి అమర్నాథ్, బూమ్, ప్రెసిడెంట్ మెడల్, ఆంధ్రగోల్డ్ వంటి పరిశ్రమలను తెచ్చారని ఎద్దేవా చేశారు. మహిళ మంగళసూత్రాలను తాకట్టు పెట్టి అప్పులు తెస్తున్నాడని విమర్శించారు. దేశంలో తలసరి అప్పు ఎక్కువగా ఉన్న రాష్ట్రం ఏపీనే అని చెప్పారు. టీడీపీ హయాంలో రూ.50 వేల లోపు ఉన్న రుణాలు మాఫీ చేశాం, రాయలసీమకు డ్రిప్ అందించాం అని లోకేష్ వివరించారు. ఎన్నికల ముందు గుర్తొచ్చిన రైతులు, ఇప్పుడు గుర్తు రావడం లేదా జగన్.? అని ప్రశ్నించారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఉద్యోగులు సంతోషంగా ఉన్నారాణి, ఇప్పుడు 1వ తేదీ జీతాలు, పెన్షన్ కూడా రావడం లేదన్నారు. కేంద్రం అప్పర్ తుంగభద్ర డ్యాంకు రూ.5,300 కోట్లు కేటాయించింది. ఇది పూర్తయితే సీమకు చుక్కనీరు కూడా రాదు. దీనిపై ఎంపీలు, సీఎం జగన్ ప్రధానిని ఎందుకు అడగడంలేదు.?

అని ప్రశ్నించారు. సీమబిడ్డ అని చెప్పుకుని కోట్లు ఖర్చు పెట్టి పాటలు రాయించుకున్నాడని, కానీ సీమకు పట్టిన శని ఈ జగన్ రెడ్డి అని లోకేష్ విమర్శించారు. రాయలసీమలో ఒక్కసాగునీటి ప్రాజెక్టైనా పూర్తి చేయలేదని, 10 శాతం పెండింగులో ఉన్న హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తి చేయలేదని చెప్పారు. అమ్మఒడి, పెన్షన్ కు జగన్ బొమ్మ ఉంటుంది. చెత్తపన్ను, క్వార్టర్ బాటిల్ పై మాత్రం జగన్ బొమ్మ ఉండదన్నారు.

నారాసుర రక్త చరిత్ర అని సాక్షిలో రాయించుకున్నాడు, భారతీరెడ్డి పీఏ, అవినాష్ రెడ్డిని సీబీఐ విచారణకు పిలుస్తోంది. సొంత బాబాయిని చంపినోన్ని సైకో అంటారు. పేదలను వేధించే వాన్ని సైకో అంటారు. జిల్లాకొక సైకో ఉన్నాడు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చిత్తూరు జిల్లా సైకో. అని లోకేష్ ధ్వజమెత్తారు. ఎర్రచందనం అక్రమ రవాణాకు కేరాఫ్ అడ్రస్ పెద్దిరెడ్డి అన్నారు. చిత్తూరుజిల్లా వీరప్పన్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం రబ్బర్ స్టాంప్ అని ఆయన పేర్కొన్నారు. ఆదిమూలంను అడ్డుపెట్టుకొని పెద్దిరెడ్డి సత్యవేడు నియోజకవర్గాన్ని అడ్డంగా దోచేస్తున్నారని ఆరోపించారు.

ఎన్ జీటీ నిషేధించినప్పటికి గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఏడాదిన్నరగా అరణియార్ నది వెంట అక్రమంగా తవ్వకాలు చేస్తున్నారని చెప్పారు. రోజుకు 100 టిప్పర్లు తవ్వేస్తూ పొరుగున ఉన్న తమిళనాడులో రూ.లక్ష చొప్పున అమ్ముకుంటూ ప్రతిరోజూ కోటిరూపాయలు దోచుకుంటున్నారన్నారు. కడప ఎంపీ అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రధానంగా ఈ దందాకు నాయకత్వం వహిస్తున్నారని లోకేష్ ఆరోపించారు.

**టిడిపి హయాంలో నిధులు**

అరణియార్ ప్రాజెక్టు మరమ్మతుల కోసం తెదేపా హయాంలో రూ.32 కోట్లు మంజూరయ్యాయని లోకేష్ తెలిపారు. రూ.6 కోట్లతో గుత్తేదారు పనులు చేసినా రూ.4 కోట్లు బిల్లులు రాకపోవడంతో పనులు నిలిపేశారని చెప్పారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మరమ్మతులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సత్యవేడు నియోజకవర్గంలో మూడున్నర ఏళ్లుగా రోడ్లు, వంతెనలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, వాటన్నింటినీ అధికారంలోకి వచ్చిన వెంటనే బాగు చేయిస్తామని వెల్లడించారు.



# బాధితులకు భరోసా ఇస్తూ సాగిపోతున్న యువగళం!

## సత్యవేడులో యువనేతకు ఆత్మీయ స్వాగతం





అరాచకపాలనపై ప్రజలను చైతన్యవంతం చేయడమే టిడిపి యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతంగా ముందుకు సాగుతోంది. పాదయాత్ర దారిలో అన్నివర్గాల ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కష్టాల్లో ఉన్న ప్రజలకు నేనున్నానన్న భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నారు. 19వరోజు పాదయాత్ర



మంగళవారం సత్యవేడు నియోజకవర్గం నారాయణవనం మండలం విత్తలతడుకు విడిది కేంద్రం నుంచి ఉదయం 9.30గంటలకు ప్రారంభమైంది. అభిమానులు, కార్యకర్తల కోసం పాదయాత్రకు బయలుదేరేముందు సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమంలో యువనేత పాల్గొన్నారు. ఏ ఒక్కరినీ నిరాశపర్చకుండా ఓపిగ్గా క్యాంప్ సైట్ వద్ద ప్రతిరోజూ1000 మందికి పైగానే లోకేష్ ఫోటోలు దిగుతున్నారు. లోకేష్‌తో ఫోటోలు



దిగేందుకు జనం ఎగబడుతున్నారు. మొబైల్స్ తీసుకురాని వారికి ఫోటోలు తీసి పంపించే ఏర్పాటు చేశారు. యువగళం యాత్ర ప్రారంభమయ్యాక క్యాంప్ సైట్ సెల్ఫీ పాయింట్ వద్ద ఇప్పటివరకూ 20 వేల మందికి పైనే ఫోటోలు దిగారు. ఎంతమంది వచ్చినా చెదరని చిరునవ్వుతో లోకేష్ తానే సెల్ఫీ తీసి ఇస్తున్నారు. తనను కలిసేందుకు వచ్చినవారిని ఆప్యాయంగా పలకరిస్తున్నారు. లోకేష్ స్పీడ్. జోష్ ను ప్రసారమాధ్యమాల్లో చూస్తున్న జనం ప్రతిరోజూ ఉదయం పెద్దఎత్తున క్యాంప్ సైట్ వద్దకు చేరుకుంటున్నారు. 19వరోజు పాదయాత్రలో అరణ్యం కండ్రిక వద్ద దాసరి సామాజికవర్గ మహిళలు లోకేష్ ను కలిసి తాము తయారుచేసి విక్రయిస్తున్న బ్యాంగిల్స్ చూపించారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వారు యువనేతకు వినతిపత్రం సమర్పించారు. తర్వాత తుంబూరు ఎస్సీ కాలనీ దళితులు లోకేష్ ను కలిసి తమకు వచ్చిన కరెంటుబిల్లులను చూపించి గోడు విన్పించారు. ఎన్నికలకు ముందు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందజేస్తానని చెప్పి, ఇప్పుడు రకరకాల కొర్రీలతో రాయితీ ఎత్తేసి విద్యుత్ భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఐఆర్ కండ్రిక వద్ద చెరకు రైతులు లోకేష్ ను కలిసి తమ బాధలు చెప్పుకున్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడంలేదని చెరుకు వారు ఆవేదన వ్యక్తంచేశారు. అప్పుల్లో కూరుకుపోయామంటూ లోకేశ్ ఎదుట కన్నీరు పెట్టుకున్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చాక



ఆదుకుంటామని, అధైర్యపడొద్దని భరోసా ఇచ్చి యువనేత ముందుకు సాగారు. భోజన విరామానంతరం ఐఆర్ కండ్రిక నుంచి పాదయాత్ర కొనసాగించిన లోకేష్‌కు దారిపొడవునా జనం నీరాజనాలు పలికారు. మేళతాళాలతో యువనేతకు అపూర్వస్వాగతం పలికారు. పాదయాత్రదారిలో నగరి నయోజకవర్గం నింద్రమండలం కొప్పేడులో లోకేష్ కు జనం నీరాజనాలు పట్టారు. కొప్పేడు ఎస్సీ కాలనీవాసులు చంద్రన్న బిడ్డ వచ్చాడంటూ రోడ్లవెంట బారులు తీరి యువనేతను చూసేందుకు పోటీపడ్డారు. లోకేష్ తో కరచాలనం చేస్తూ ఆనందంతో కేరింతలు కొట్టారు.

**పాదయాత్రలో యువనేత ఎదుట వివిధ వర్గాల ప్రజల మనోభావాలు: మా జీవనోపాధిని దెబ్బ తీయొద్దు - బి.అమరావతి, విత్తలతడుకు**

మేము చాటలు, బుట్టలు, గంపలు తయారుచేసు అమ్ముకుని జీవనం సాగిస్తాము. వాటికి అవసరమైన వెదురు బొంగులో అడవుల నుంచి తెచ్చుకుంటాము. గతంలో ఎటువంటి అడ్డంకులూ లేకుండా ఎదురు బొంగులు తెచ్చుకునే వారం. కానీ ఇప్పుడు ఫారెస్ట్ అధికారులు పట్టుకుంటున్నారు. 15 రోజులపాటు కష్టపడితే 40 చాటలు చేస్తాము. ఒక్కో చాట 50 రూపాయలకు విక్రయిస్తాం. ఎదురు బొంగులు తెచ్చుకుంటుంటే కేసులు పెట్టి స్టేషన్లలో పెడుతున్నారు.



మా జీవనోపాధి దెబ్బతీస్తే ఎలా బతకాలి? ప్రభుత్వం మా సమస్యలపై దృష్టి పెట్టడం లేదు. (విత్తలతడుకు గ్రామంలో లోకేష్ ను కలసి సమస్య తెలిపారు).

**రూ.40,850ల కరెంట్ బిల్లువచ్చింది ఎలా కట్టాలి? -మునివేలు, తుంబూరు దళితవాడ.**

మా దళితులకు జగన్ 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అన్నాడు. గతంలో నాకు కరెంట్ బిల్లు 200 యూనిట్లకు లోపు వచ్చేది. అందువల్ల నేను కరెంట్ బిల్లు



చెల్లించలేదు. మూడు సంవత్సరాల ఎనిమిది నెలల నుంచి ఫైన్లు వేసుకుంటూ వస్తూ ఇప్పుడు రూ.40,850లు కట్టమంటున్నారు. లేదంటే కనెక్షన్ కనెక్షన్ తీస్తామని చెప్పడంతో నెలకు వెయ్యి చొప్పున కడుతున్నా. అమలుచేయడం చేతకానప్పుడు మా దళితులకు ఉచిత హామీలు ఎందుకు ఇవ్వాలి? (తుంబూరు దళితవాడ వద్ద లోకేష్ ను కలసి కరెంట్ బిల్లు కూడా అందించారు.





